విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:89 | volume: 1, Issue:89 | మంగళవారం 28 అక్టోబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## దందాల జోలికి వస్తే ఊరుకోం...



**-హైడ్రా ప్రజావాణికి 52 ఫిర్యాదులు...**

**-కబ్జాదారులపై కమిషనర్ దృష్టి...**

**హైదరాబాద్, అక్టోబర్ 27:**నగర శివారు ప్రాంతాల్లో జరుగుతున్న ప్రభుత్వ భూములు, చెరువుల ఆక్రమణలు, రోడ్ల కబ్జాలపై హైదరాబాద్ అభివృద్ధి సంస్థ (హైడ్రా) ప్రజావాణి వేదికగా పౌరులు తమ గళం వినిపిస్తున్నారు. ఎక్కడ అక్రమం జరిగినా చూస్తూ ఊరుకోకుండా, ఫొటోలు, వీడియోలతో సహా సాక్ష్యాలను చూపిస్తూ నేరుగా హైడ్రా కార్యాలయానికి వచ్చి ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ ప్రజావాణి ద్వారా తమ దశాబ్దాల సమస్యలకు సైతం త్వరగా పరిష్కారం దొరుకుతుందనే నమ్మకంతో సోమవారం ఒక్కరోజే 52 ఫిర్యాదులు అందాయి. కొందరు బాహాటంగా ఫిర్యాదులు చేస్తుండగా, మరికొందరు తమ వివరాలు బయటపెట్టవద్దని అధికారులను కోరారు.అందిన ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ప్రత్యేకంగా పరిశీలించారు. అత్యధికంగా ఫిర్యాదులు కబ్జాల మీదనే ఉండటం గమనార్హం. బాలానగర్ మండలం, కూకట్‌పల్లిలోని హస్మత్‌పేటలో ప్రభుత్వానికి చెందిన 10 ఎకరాల భూమిని ఆక్రమిస్తున్నారని ఫిర్యాదు వచ్చింది. అదే ప్రాంతంలో, నిజాం కాలం నాటి చారిత్రక విలువ కలిగిన 28.28 ఎకరాల ప్రభుత్వ భూమిని స్థానిక రాజకీయ నాయకులు రియల్ ఎస్టేట్ వెంచర్‌గా మార్చి విక్రయిస్తున్నారని ఓల్డ్ బోయిన్‌పల్లి నివాసులు సాక్ష్యాలతో సహా ఫిర్యాదు చేశారు.మరో ప్రధాన సమస్య చెరువుల అన్యాక్రాంతం. కూకట్‌పల్లి ప్రాంతంలోని పరికి చెరువులో సుమారు 12 ఎకరాల మేర రాత్రికి రాత్రే మట్టిపోసి ఆక్రమించారని, అక్కడ 18 అంతస్తుల అపార్ట్‌మెంట్ నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తే ప్లాట్లు కొన్నవారు నష్టపోతారని హెచ్చరించారు. శంషాబాద్ మండలం, పెద్దగోల్కొండలో సరసింహకుంట తూములు మూసివేయడం, అలుగు ఎత్తు పెంచడంతో పంట పొలాలు మునిగి, ఆ నీరు ఔటర్ రింగు రోడ్డుపైనా చేరుతోందని గ్రామ ప్రజలు మొరపెట్టుకున్నారు. సంగారెడ్డి జిల్లా, అమీన్‌పూర్ మున్సిపాలిటీలోని శాంబుని కుంట వాస్తవ విస్తీర్ణం 22 ఎకరాలు ఉన్నా, ప్రస్తుతం ఆరేడు ఎకరాలకు పరిమితమైందని, మట్టిపోసి ఆక్రమణలు జరుగుతున్నాయని ఫిర్యాదు అందింది. అమీన్‌పూర్ పెద్ద చెరువులో కూడా భవన నిర్మాణాలు చేపడుతున్నారని, అడ్డుకున్న తమపై దాడులు చేసి, పోలీసు కేసులతో భయపెడుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే, రోడ్ల ఆక్రమణలపై కూడా ఫిర్యాదులు అందాయి. సాగర్‌రోడ్డులోని యశోదానగర్ కాలనీలో ఇంటి స్థలాల యజమానులు రోడ్డును కలుపుకొని దారి లేకుండా చేస్తున్నారని రెసిడెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. దీంతో కాలనీ రోడ్ల మీదుగా తిరగాలంటే కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోందని వాపోయారు. మొత్తం 52 ఫిర్యాదులను పరిశీలించిన కమిషనర్ రంగనాథ్, వెంటనే ఆయా విభాగాల అధికారులు రంగంలోకి దిగి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు.

## నవీన్ యాదవ్ గెలుపుపై మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యూహ రచన



**హైదరాబాద్, అక్టోబర్ 27:** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం వ్యూహాన్ని మరింత పదును పెట్టే దిశగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక సమావేశం నిర్వహించారు. మంత్రి క్వార్టర్స్‌లో జరిగిన ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్‌గూడా డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నేతలు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారాన్ని మరింత వేగవంతం చేసేలా ఈ సమావేశంలో సమగ్ర కార్యాచరణ రూపొందించారు. ముఖ్యమంత్రి రోడ్ షో నిర్వహించడం ద్వారా ప్రచారానికి మరింత జోష్ నింపాలని నిర్ణయించారు. యూసుఫ్‌గూడా డివిజన్‌లోని ప్రతి కాలనీలో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ ప్రచారంలో ప్రజాపాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని నిర్ణయం తీసుకున్నారు. లోకల్ క్యాడర్‌లో “జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుస్తుంది” అనే నమ్మకాన్ని, ఉత్సాహాన్ని నింపాలని సూచించారు.–పోలింగ్ పర్యవేక్షణకు ప్రత్యేక ప్రణాళిక పోలింగ్ రోజు ఓటింగ్ శాతాన్ని పెంచేలా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. ప్రతి 100 ఓట్లకు ఒక ఇన్‌ఛార్జిని ఏర్పాటు చేసి, పోలింగ్ రోజు ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రానికి చేరుకొని ఓటు వేసేలా పర్యవేక్షణ చేయాలని మంత్రి ప్రభాకర్ దిశా నిర్దేశం చేశారు. ఈ వ్యూహాల ద్వారా యూసుఫ్‌గూడా డివిజన్‌లో భారీ మెజారిటీ సాధించేలా సమగ్ర కార్యాచరణను రూపొందించారు.సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం. నరేందర్ రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు ఈర్లపల్లి శంకయ్య, కసిరెడ్డి నారాయణ రెడ్డి, బత్తుల లక్ష్మా రెడ్డి, జయవీర్ రెడ్డి, బెల్లయ్య నాయక్, శివసేన రెడ్డి, గిరిధర్ రెడ్డి, గుత్తా అమిత్ రెడ్డి, ఎగ్గే మల్లేశం, లక్ష్మణ్ యాదవ్, ఝాన్సీ రెడ్డి, కుస్రు పాషా, సంజయ్ గౌడ్, డివిజన్ ప్రెసిడెంట్ ఫిరోజ్ ఖాన్ తదితరులు హాజరయ్యారు.

## వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో పత్తి
# కొనుగోలు కేంద్రం ప్రారంభం

**-రూ.8,110 మద్దతు ధరకు విక్రయించాలని మంత్రి కొండా సురేఖ సూచన...**



**వరంగల్, అక్టోబర్ 27:**దళారుల మోసాలకు గురికాకుండా ఉండేందుకు, కాంగ్రెస్ ప్రభుత్వం పత్తిని మద్దతు ధరకు నేరుగా కొనుగోలు చేసే విధానాన్ని అమలు చేస్తోందని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తెలిపారు. వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆమె కలెక్టర్, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ప్రభుత్వం పత్తి పంటకు క్వింటాల్‌కు రూ.8,110 మద్దతు ధరను నిర్ణయించిందని మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ఉండేందుకు తమ పత్తిని నేరుగా సీసీఐ కేంద్రాలకు విక్రయించాలని ఆమె సూచించారు. కొనుగోలు కేంద్రాలలో తేమ శాతం పేరుతో రైతులను ఎవరైనా ఇబ్బంది పెట్టినా, మోసాలకు పాల్పడినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందకుండా, ధైర్యంగా తమ పంటను ప్రభుత్వ కేంద్రాలకు తీసుకురావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం...

**-మంత్రులు, అధికారుల అధికారిక గృహాల మరమ్మతు ఖర్చుల పెంపు...**

**హైదరాబాద్, అక్టోబర్ 27:**తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ అధికారిక గృహాల్లో నివసించే మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్, ఇతర ఉన్నతాధికారుల నివాసాల మరమ్మతుల ఖర్చుల పరిమితులను పెంచుతూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన కూలీ మరియు మెటీరియల్ ఖర్చులను పరిగణనలోకి తీసుకుని, దాదాపు పదిహేనేళ్ల క్రితం నిర్ణయించిన రేట్లను తాజాగా సడలించింది. కొత్తగా పెంచిన సీలింగ్ లిమిట్ల ప్రకారం, మంత్రుల అధికారిక నివాసాల మరమ్మతుల కోసం రూ.20 లక్షల వరకు ఖర్చు చేసేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అలాగే, ఐఏఎస్ మరియు ఐపీఎస్ అధికారుల గృహాల రిపేర్ ఖర్చుల పరిమితిని రూ.12 లక్షల వరకు పెంచారు. ఇతర ప్రభుత్వ అధికారుల అధికారిక నివాసాల మరమ్మతులకు రూ.7 లక్షల వరకు ఖర్చు చేసేందుకు ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చింది.ఆర్ అండ్ బీ చీఫ్ ఇంజనీర్ సిఫార్సులను పరిశీలించిన అనంతరం ప్రభుత్వం ఈ పెంపునకు ఆమోదం తెలిపింది. పెంచిన ఈ కొత్త పరిమితులను తక్షణమే అమలు చేయాలని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాస్ రాజ్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## మోదీ కోసం పనిచేస్తున్న రేవంత్




హైదరాబాద్ : తెలంగాణలో నడుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదని, కాంగ్రెస్–బీజేపీ కలిసి నడిపిస్తున్న ప్రభుత్వమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. కేంద్రంలోని మోదీ సర్కారు తెచ్చిన చట్టాలను బీజేపీ పాలిత రాష్ట్రాల కంటే కూడా తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి త్వరగా అమలు చేస్తారని ఆయన విమర్శించారు. శంషాబాద్‌లో బీఆర్ఎస్ పైనార్టీ నేతలతో జరిగిన సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు.కేటీఆర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ‘బడే భాయ్’ (మోదీ) కోసం పనిచేస్తున్నారని, అందుకే ఇక్కడ నడుస్తున్నది కాంగ్రెస్–బీజేపీ కలిసి నడిపిస్తున్న ప్రభుత్వమని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలే కాకుండా వంద గ్యారెంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ చెప్పిందని, తులం బంగారం ఇస్తాం, యువతులకు రూ.2500 ఇస్తాం, వృద్ధులకు రూ.4 వేలు పెన్షన్ ఇస్తామని అరచేతిలో స్వర్గం చూపించారని ఎద్దేవా చేశారు.

## లంకాల దీపక్ రెడ్డితో కలిసి డా. కె. లక్ష్మణ్ పాదయాత్ర



హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ రాజ్యసభ సభ్యులు, జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డా. కె. లక్ష్మణ్ చురుకుగా పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డితో కలిసి ఆయన శ్రీనగర్ కాలనీ డివిజన్‌లో పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర ఎర్రారెడ్డి గూడ హనుమాన్ దేవాలయం నుంచి ప్రారంభమైంది. ఎర్రారెడ్డి గూడ, ఆర్‌బీఐ క్వార్టర్స్ మరియు ఇంజనీర్స్ కాలనీ ప్రాంతాల మీదుగా సాగింది. స్థానిక నివాసితుల నుంచి ఈ పాదయాత్రకు అనూహ్యమైన ఉత్సాహం, మద్దతు లభించినట్లు డా. కె. లక్ష్మణ్ తెలిపారు. లంకాల దీపక్ రెడ్డి గెలుపు కోసం ప్రజలు ఉత్సాహంగా మద్దతు ఇవ్వడం పట్ల డా. లక్ష్మణ్ ధన్యవాదాలు తెలిపారు. ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## రాష్ట్రంపై ‘మొంథా’ ప్రభావం



**హైదరాబాద్, అక్టోబర్ 27:**‘మొంథా’ తుఫాను కారణంగా తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో వర్షాలపై హైదరాబాద్ వాతావరణ కేంద్రం కీలక అప్‌డేట్ ఇచ్చింది. రాష్ట్రంలో రాబోయే మూడు రోజుల పాటు వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. నిన్న ఆగ్నేయ బంగాళాఖాతం పరిసరాల్లో కేంద్రీకృతమైన తీవ్ర వాయుగుండం మరింత బలపడి, రాత్రి సుమారు 23:30 గంటలకు నైరుతి బంగాళాఖాతం, సమీప ఆగ్నేయ బంగాళాఖాతం ప్రాంతంలో తుఫానుగా మారింది. దీనికి ‘మొంథా’ అని పేరు పెట్టారు. ఈ తీవ్ర తుఫాను మచిలీపట్నం కళింగపట్నం మధ్యలో, ఇంచుమించు కాకినాడకు సమీపంలో రేపు సాయంత్రం లేదా రాత్రి సమయంలో ఆంధ్రప్రదేశ్ తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ‘మొంథా’ తుఫాను పయనం కారణంగా తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు విస్తృతంగా కురవనున్నాయి. సోమవారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మంగళవారం, బుధవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో చాలాచోట్ల తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.కావున, ప్రజలు అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు పెట్టుకోరాదని, రైతులు తమ పంట ఉత్పత్తులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులు సూచిస్తున్నారు. విద్యుత్, రోడ్డు మార్గాలకు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను అప్రమత్తం చేశారు.

## వెన్నెల నగర్ లో నీటి ,కరెంటు రోడ్డు సౌకర్యాలు కల్పించాలి....

**–సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ కన్వీనర్,ఆవాజ్ పట్టణ కార్యదర్శి, జలాల్ డిమాండ్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 27( మన వార్తా ప్రతినిధి)**కొత్తగూడెం పట్టణంలోని పాత కొత్తగూడెంలో 75 గజాల ప్రభుత్వ స్థల లబ్ధిదారుల వెన్నెల నగర్ కాలనీలో నీటి, సమస్య కరెంటు సమస్య ,రోడ్ల సమస్య తక్షణమే పరిష్కరించాలని సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ కన్వీనర్, ఆవాజ్ పట్టణ కార్యదర్శి జలాల్ డిమాండ్ చేశారు. నేడు కొత్తగూడెం మున్సిపాలిటీ కార్యాలయంలో ధర్నా ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత కొత్తగూడెంలో గత ప్రభుత్వం ఇచ్చిన 75 గజాల స్థలంలో సౌకర్యాలు కల్పించడంలో కాలయాపన సరైంది కాదని స్థలాలు ఇచ్చి సమస్యలు పరిష్కరించకుండా వదిలేశారని ఆయన తెలిపారు. నీళ్ల లేకుండా ఇండ్లు ఎలా కడతారని అధికారులను ప్రశ్నించాలి. గతంలోనే అక్కడ సమస్యలు పరిష్కరించమని అనేకసార్లు అధికారులకు విజ్ఞప్తులు చేసి ఆందోళనలు చేసినప్పటికీ దృష్టి సారించకపోవడం బాధాకరమని ఆయన విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు 45 రోజుల్లో ముగ్గు పోసుకోకపోతే రద్దు అవుతుంది అంటూ అధికారులు హడావుడి చేస్తున్నారు తప్ప ఆ కాలనీలో సమస్యలు పరిష్కరించకపోతే కట్టుకోలేరనే ఆలోచన చేయకపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. అనేక స్థలాల్లో విద్యుత్ పోల్లు ఉన్నాయని ఆ నిరుపయోగ విద్యుత్ స్తంభాలను తొలగించాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ పట్టించుకోవడంలేదని ఆయనే అన్నారు. అక్కడ సమస్యలు పరిష్కరించే దాకా ఎలాంటి ముగ్గులు వేసుకునే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి అక్కడి సమస్యలు పరిష్కరించి నిరుపేదలు ఇల్లు కట్టుకునే విధంగా కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ సుజాతకు అందించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్కడి సమస్యలు స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు పాల్గొన్నారు.



## భద్రాచలంలో గోదావరి ఘట్టం వద్ద ప్రమాదం భక్తురాలికి విరిగిన కాలు



**–భక్తుల భద్రతపై సందేహాలు వ్యక్తం చేస్తున్న ప్రజలు...**

**భద్రాచలం, అక్టోబర్ 27. ( మన వార్త ప్రతినిధి).**కార్తీకమాసం సందర్భంగా భద్రాచల పుణ్యక్షేత్రము నందు గోదావరి నదికి విచ్చేసిన భక్తురాలు గోదావరి స్నాన ఘట్టం వద్ద ప్రమాదవశాత్తూ జారిపడి తీవ్రంగా గాయపడింది. సోమవారం ఉదయం గోదావరి నదీ ఘట్టంలో పూజల కోసం నదిలోకి అడుగుపెడుతున్న సమయంలో, బురద మట్టి ఎక్కువగా ఉండటంతో భక్తురాలు కాలుజారి కిందపడిందని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆమె కాలు ఎముక విరిగినట్లు సమాచారం. గాయాలతో ఉన్న భక్తురాలని సంఘటనా స్థలంలో ఉన్న ఇతర భక్తులు, స్థానికులు అత్యవసరంగా అంబులెన్స్ సాయంతో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం తరువాత ఘట్టం సమీపంలోని భక్తులు భయాందోళనకు గురయ్యారు. భద్రాచలం గోదావరి స్నాన ఘట్టాలు ప్రతి కార్తీక మాసంలో వేలాది మంది భక్తులతో నిండిపోతాయి. పవిత్ర నదీస్నానం పుణ్యప్రదమని భక్తులు విశ్వసిస్తూ, తెల్లవారుజాము నుంచే ఘట్టాలకు తరలివస్తున్నారు. అయితే బురద, మట్టి ఎక్కువగా ఉండటం వల్ల భక్తులు అసౌకర్యం ఎదుర్కొంటున్నారని తెలిపారు. "ఇంత పెద్ద పుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీ పెరుగుతున్న సమయంలో బురద తొలగించే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో అధికారులు ఆలోచించాలి," అంటూ భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి ఘట్టాల వద్ద శుభ్రతతో పాటు భద్రతా ఏర్పాట్లను పటిష్టం చేయాలని, బాధ్యత వహించే శాఖలు సకాలంలో చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, కార్తీక మాసంలో రోజువారీ స్నానాల సమయంలో భక్తుల రద్దీ అధికంగా ఉండే కారణంగా ఘట్టాల పరిశుభ్రత, లైటింగ్ సదుపాయాలు, రక్షణా బృందాల ఏర్పాట్లు అవసరమని స్థానికులు భక్తులు సూచిస్తున్నారు.

## గిరిజన యువతకు డిజిటల్ ఉద్యోగావకాశాలు ఐ.టి.డి.ఏ. ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్




**భద్రాచలం, అక్టోబర్ 27. ( మన వార్త ప్రతినిధి ).**గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ట్రైకార్ ద్వారా నిరుద్యోగులను ఉద్యోగులుగా మారుస్తూ, వారికి తగిన అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ ఆధారిత ఏఐ (ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్) ఆధారిత డిజిటల్ ప్లాట్‌ఫాం ఏర్పాటు చేయబడిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. ఆయన సోమవారం విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ, ఈ డిజిటల్ ప్లాట్‌ఫాం https://deet.telangana.gov.in ఉద్యోగాలను ఆశిస్తున్న నిరుద్యోగులకు మరియు ఉద్యోగులు అవసరమైన పరిశ్రమలకు వారధిగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్లాట్‌ఫాం ద్వారా నిరుద్యోగులు తమ విద్యార్హత, నైపుణ్యాలను నమోదు చేసుకొని, వాటికి అనుగుణంగా ప్రైవేటు రంగంలోని పనులను పొందే అవకాశం ఉందని వివరించారు. ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువత ఈ వెబ్‌సైట్‌లో తమ పేర్లు నమోదు చేయాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాల కోసం ఐటిడిఏ భద్రాచలంలోని భవిత సెల్‌ను సంప్రదించాలని ప్రాజెక్టు అధికారి రాహుల్ పేర్కొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటన విజయవంతం చేయండి



**–నేడు 43 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ...**

**–మిరియాల వెంకటమణ గుప్తా...**

**మధిర,అక్టోబర్ 27( మన వార్త ):**నేడు మధిర పట్టణంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటిస్తారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా తెలిపారు.సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు సమావేశంలో పాల్గొన్న, వెంకటరమణ గుప్తా మాట్లాడుతూ,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదగా నేడు మధిర నియోజకవర్గంలో రూ. 43 కోట్లతో వివిధ విద్యుత్ శాఖ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు.మధిర రూ. 28 కోట్ల రూపాయల వ్యయంతో విద్యుత్ అండర్ కేబుల్ పనులకు, మడుపల్లిలో మూడు కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న నూతన సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, వైరా రోడ్డు నందు జిలుగుమాడు సబ్ స్టేషన్ వద్ద శంకుస్థాపన చేయనున్నారు.కావున మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ కమిటీ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, కార్యకర్తలు అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.ఈ సమావేశంలో డివిజన్ కమిటీ సభ్యులు షేక్ జహంగీర్,బుల్లెద్దు రాజేంద్ర, బాణావత్ వెంకటరమణ నాయక్, షేక్ బాజీ,తలుపుల వెంకటేశ్వర్లు, మాగం ప్రసాద్, కోటా డేవిడ్, బండారు నరసింహారావు, మోదుగుబాబు,షేక్ రబ్బానీ, గౌసుద్దీన్, మైలవరపు చక్రి, గద్దల విజయ్, సువర్ణ కంటి రామకృష్ణ, నాగబోయిన రామారావు, సబ్జా ప్రసాద్ దోర్నాల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు ఐటీడీఏ పీఓ బి. రాహుల్



**–గిరిజన దర్బార్‌లో పథకాల పరిష్కార చర్యలు...**

**–గిరిజన అర్జీల పరిష్కారానికి ఐటీడీఏ కృషి...**

**–గిరిజన సంక్షేమం పట్ల ఐటీడీఏ దృష్టి...**

**భద్రాచలం, అక్టోబర్ 27. ( మన వార్త ప్రతినిధి ).** భద్రాచలం ఐటీడీఏ పరిధిలో నిర్వహించిన గిరిజన దర్బార్లో గిరిజనుల అర్జీలను స్వీకరించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతీ అర్హ గిరిజన కుటుంబానికి చేరేలా కృషి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన దర్బార్‌లో వివిధ గిరిజన గ్రామాల నుండి గిరిజనులు జీవనోపాధి మరియు సంక్షేమ పథకాల కోసం అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి రాహుల్ మాట్లాడుతూ, గిరిజనులు తమ సమస్యలు లిఖితపూర్వకంగా సమర్పిస్తే, వాటికి సంబంధించిన యూనిట్ అధికారులు పరిశీలించి సముచిత పరిష్కారం చూపాలని సూచించారు. దర్బార్ సందర్భంగా పోడు భూముల పట్టాలు ఆన్లైన్ చేయడం, పేర్లు మార్పు చేయించడం, భూసమస్యలు, వ్యక్తిగత సమస్యలు, చేపల సొసైటీల ఏర్పాటు, స్వయం ఉపాధి శిక్షణలు, వ్యవసాయానికి అవసరమైన కరెంటు మరియు రుణ సదుపాయాలు, త్రీఫేస్ విద్యుత్ కల్పన, దీర్ఘకాలిక వ్యాధుల చికిత్సకు ఆర్థిక సహాయం, సోలార్ కనెక్షన్లు, ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్ఎం ఉద్యోగ భృతి వంటి విషయాలపై గిరిజనులు అర్జీలు సమర్పించారు. ఈ అర్జీలను సంబంధిత అధికారుల సమక్షంలో ఆన్లైన్‌లో నమోదు చేసి, విడతల వారీగా పరిష్కారం కల్పించనున్నట్లు పీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, గురుకులం ఆర్సీఓ అరుణకుమారి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏఓ రాంబాబు, ఇంచార్జ్ ఎస్.ఓ భాస్కరన్, హార్టికల్చర్ అధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, పి.వి.టి.జీ. అధికారి రాజారావు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, మిషన్ భగీరథ ఏఈఈ నారాయణరావు, ఎల్‌టిఆర్‌డిటి వెంకటేశ్వరరావు, హెచ్ఈఓ లింగ నాయక్, జీసీసీ మేనేజర్ జయరాజ్, ఏవో నరేందర్, వివిధ శాఖలనుంచి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ములకలపల్లి తహసీల్దార్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ గ్రామ పరిపాలనాధికారి ఏసీబీకి పట్టుబాటు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములకలపల్లి, అక్టోబర్ 27. (మన వార్త ప్రతినిధి).**ములకలపల్లి తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గ్రామ పరిపాలనాధికారి (వి.ఆర్.ఓ.)ని లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఈ దాడిలో, ములకలపల్లి మండలంలోని పూసుగూడెం గ్రామానికి చెందిన గ్రామ పరిపాలనాధికారి బానోత్ శ్రీనివాస్ నాయక్, వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్‌కు సంబంధించి రూ.60,000 లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. అందులో రూ.40,000 ఇప్పటికే తీసుకొని, రూ.15,000 స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో ములకలపల్లి ప్రాంతంలో కలకలం రేగింది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమస్యలను పరిష్కరించండి...



**–ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు బండారు ప్రశాంత్...**

**రామాయంపేట అక్టోబర్ 27( మన వార్త ప్రతినిధి)**రామాయంపేట మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికి మౌలిక వసతులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొండడంతో వెంటనే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో రామాయంపేట పట్టణంలో ధర్నా రాస్తారోకో చేపట్టారు, ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు ప్రశాంత్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాల ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తున్న ఎలాంటి మౌలిక వసతులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కళాశాలలో విద్యను అభ్యసించాలన్న దృష్టి సారించలేకపోతున్నారని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ తో పాటు విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అనుగుణంగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ విద్యను అభ్యసించే విధంగా చూడాలని ఆయన కోరారు. కళాశాలలో అటెండర్లు లేక అటెండర్లు చేయాల్సిన పని కూడా విద్యార్థులు కళాశాల అధ్యాపకులు పనులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. కళాశాలలో మొత్తం 150 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తుంటే వారిలో 50 మంది మహిళా విద్యార్థులు ఉన్నారని మహిళా విద్యార్థులు అందరూ ఒకే వాష్ రూమ్ను వాడుకోవడం జరుగుతుందని, విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేక సెకండియర్ మరియు థర్డ్ ఇయర్ చదివే విద్యార్థులు బయట కూర్చుని విద్యను అభ్యసించే పరిస్థితి నెలకొందని వారు వాపోయారు, కనీసం విద్యార్థులు తాగడానికి నీళ్లు కూడా లేవని డిగ్రీ కళాశాలలో ఉన్న సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి అర్జున్, ఆదర్శ కళాశాల అధ్యక్షులు దీక్షిత్, కార్యకర్తలు శివ, కిరణ్, భరత్, నవదీప్, భరత్ సింగ్, నవదీప్, ప్రశాంత్, రోహిత్, సన్నీ, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

## కుక్కలు కోతుల బెడద తీవ్రంగా ఉంది ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...



**–మండల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్...**

**చేగుంట అక్టోబర్ 27 ( మన వార్త ప్రతినిధి )**గ్రామాల్లో కుక్కలు కోతులు బెడద తీవ్రంగా ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కుక్కకాటుకు కోతికాటుకు వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ అనిల్ కుమార్ తెలిపారు. చేగుంట మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ చేగుంట మండలంలోని గ్రామాలలో కుక్కల బెడద కోతుల బెడద తీవ్రంగా ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిన్నపిల్లలను ఒంటరిగా బయటకు పంపకూడదని ఆయన తెలిపారు, మండలంలోని 75 మందికి ఇప్పటివరకు కుక్కకాటుకు సంబంధించిన వ్యాక్సిన్లు ఇవ్వడం జరిగిందని, చేగుంట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా కుక్క కాని కోతికాని కాటు వేస్తే వెంటనే ఆసుపత్రికి వచ్చి చికిత్సలు పొందాలని ఆయన తెలిపారు.

## దివ్యాంగుల చట్టం 2016 పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్




**కొత్తగూడెం, అక్టోబర్ 27. ( మన వార్త ప్రతినిధి)**భద్రాద్రి ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 'దివ్యాంగుల హక్కుల చట్టం 2016' పోస్టర్లను సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ, "దివ్యాంగులపై అసభ్య పదజాలం ఉపయోగించడం, ఎగతాళి చేయడం లేదా వారి పరికరాలను ధ్వంసం చేయడం వంటి చర్యలు తీవ్రమైన నేరాలుగా పరిగణించబడతాయి. దివ్యాంగుల చట్టం 2016లోని 92/A సెక్షన్ ప్రకారం, ఇలాంటి నేరాలకు ఆరు నెలల నుండి రెండు సంవత్సరాల వరకు జైలుశిక్ష, అలాగే రూ.10 వేల నుండి రూ.5 లక్షల వరకు జరిమానా విధించబడుతుంది" అని తెలిపారు. సమాజంలో దివ్యాంగులను ప్రతి రంగంలోనూ ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. దివ్యాంగుల చట్టం 2016పై జిల్లా స్థాయి అధికారులతో త్వరలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఊటుకూరి సాయిరాం, కార్యదర్శి అన్నం సత్తిబాబు, ఉపాధ్యక్షులు కిష్టా శ్రీనివాసరావు వాల్మీకి, సామాజిక ఉద్యమ నాయకులు అలవాలరాజా పెరియార్, పరివర్తన యశోద ఫౌండేషన్ అధ్యక్షుడు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, అప్పన్న దాసు బాబు, మద్దెల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయండి

**-ఎమ్మెల్యే చొరవతో స్థలం ఏర్పాటు...**
**-ఏర్పాట్లను పరిశీలిస్తున్న అగ్రికల్చర్ అధికారులు...**
**-స్థల సేకరణకు ఇరిగేషన్ అధికారుల సహకారం...**



**బూర్గంపాడు / మనవార్త** :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లిబంజర మేజర్ గ్రామ పంచాయతీలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాట్లు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చొరవతో వేగంగా జరుగుతున్నాయి. ఖరీఫ్ పంట కాలం దగ్గర పడుతున్నందున రైతులు ఇబ్బంది పడకుండా ముందస్తుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అగ్రికల్చర్ అధికారులకు స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలను జారీ చేయడంతో అగ్రికల్చర్ అధికారులు ఏడిఏ తాతారావు బృందం స్థలం పరిశీలించి, జింకలగూడెం గ్రామం సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ పక్కన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు కూడా భాగస్వామ్యం కావడంతో ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి...



**-వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్ విజయచంద్ర...**

**మధిర,అక్టోబర్ 27(మన వార్త):**ప్రతి మంగళవారం ఉదయం 10 గంటలకు రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అన్నదాతలు విధిగా ప్రోగ్రాంకు హాజరై సాగులో మెలకువలు తెలుసుకోవాలని సోమవారం పత్రికలకు ఇచ్చిన ఒక ప్రకటనలో మధిర డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్ విజయ చంద్ర కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల సహకారంతో రైతు వేదికలలో ప్రతి రైతులతో నేరుగా మాట్లాడే 'రైతు నేస్తం'కార్యక్రమాన్ని ప్రారంభించి వ్యవసాయ, అనుబంధ శాఖల కార్యకలాపాలపై అవగాహన కల్పిస్తున్నారు అని తెలిపారు.మంగళవారం నిర్వహించిన 'రైతు నేస్తం'కార్యక్రమంలో పత్తి కొనుగోలు కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కిసాన్ కపాస్' యాప్ గురించి వివరిస్తారని అలాగే, మొక్కజొన్న కొనుగోలపై అవగాహన కల్పిస్తారని పంటల సాగులో సరైన సమయానికి కలుపు యాజమాన్యం అవసరం అన్నారు. కలుపు నివారించకపోతే పురుగులు, వ్యాధుల వల్ల కలిగే పంట నష్టంతో సమానంగా దిగుబడులు ప్రభావితం చేసే అవకాశం ఉన్నదని శాస్త్రవేత్తలు వివరించారు. ఇప్పుడున్న పంటల స్థితి,పంట తెగుళ్లు, కలుపు నివారణకు వివిధ మార్గాలను శాస్త్రవేత్తలు వివరిస్తారని తెలిపారు.రైతులు వీడియో కాన్ఫరెన్స్ ఉన్న రైతు వేదికలకు హాజరై రైతు నేస్తం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## లక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా మద్యం దుకాణాల ఎంపిక

**-సూర్యాపేట జిల్లాలో 93 షాపులు లక్కీ డ్రా ద్వారా ఎంపిక...**
**-93 మద్యం దుకాణాలకు 2771 టెండర్ల దాఖలు...**
**-ప్రభుత్వ నిబంధనల ప్రకారమే మద్యం దుకాణాలు నిర్వహించాలి- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్...**

**కోదాడ అక్టోబర్ 27(మన వార్త ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లాలో లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాలను పారదర్శకంగా ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్కీ డ్రా అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని స్పష్టం చేశారు. 2025- 27 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో మొత్తం 93 దుకాణాలు ఉన్నాయని,వాటిలో గౌడ్లకు 27 షాప్ లు,ఎస్సీ లకు 10 షాప్ లు ,ఎస్ టి లకు చెందిన 3 షాప్ లు రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని వెల్లడించారు. సెప్టెంబర్ 26 వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరణ మొదలుపెట్టామని, దరఖాస్తులు అక్టోబర్ 23 వరకు స్వీకరించామని తెలిపారు.మొత్తం 2771 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు.లక్కీ డ్రా లో మద్యం షాపులు పొందిన వారు డిసెంబర్ 1 వ తేదీ నుండి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు నిర్వహించవచ్చని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలు నిర్వహించాలని ఆదేశించారు.మద్యం షాపులు పొందిన వారు నిర్దేశించిన సమయంలో గా లైసెన్స్ ఫీజు చెల్లించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మానాయక్, ఎక్సైజ్ సి ఐ లు మల్లయ్య, శంకర్, నాగార్జున రెడ్డి, రజిత, స్టీఫెన్ సన్, ఎస్ ఐ లు, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.





## సీపీఐ సీనియర్ నాయకుడు భాగం కేశవులకు నివాళులర్పించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 27 (మనవార్త ప్రతినిధి)** సుజాతనగర్ మండలం కొత్త అంజనాపురం గ్రామపంచాయతీ వాసి, భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) సీనియర్ నాయకుడు భాగం కేశవులు మరణ వార్త తెలిసి పార్టీ నాయకులు నివాళులర్పించారు.సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, కేశవులు ఇంటికి వెళ్లి ఆయన భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు భూక్య దస్రు, సుజాతనగర్ మండల కార్యదర్శి కోమారి హనుమంతరావు, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, వైద్యులు నాగరాజు, రమేష్ బాబు, పార్టీ నాయకులు చంద్ర నరేందర్, తాళ్లూరి పాపారావు, తాళ్లూరి ధర్మారావు, కుమారి కృష్ణ, బాలు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారం పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం...



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, అక్టోబర్ 27 మన వార్త** :పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల సందర్భంలో భాగంగా బొల్లారం పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైంది.త్రిశూల్ గవర్నమెంట్ హై స్కూల్కు చెందిన సుమారు 35 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులకు పోలీస్ వ్యవస్థ పనితీరును ప్రత్యక్షంగా చూపించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ కే. రవికుమార్, ఎస్ఐ నాగరాజు, రిసెప్షన్ కానిస్టేబుల్ పరమేశ్వరి విద్యార్థులకు పోలీస్ స్టేషన్లో జరుగే వివిధ విధులు,రికార్డుల నిర్వహణ,పెట్రోలింగ్ వ్యవస్థ, కేసుల నమోదు ప్రక్రియ,ఎఫ్ఐఆర్ ఎలా నమోదు చేస్తారు వంటి అంశాలపై వివరణాత్మకంగా వివరించారు.విద్యార్థులు పోలీస్ స్టేషన్ను సందర్శించి అక్కడి సదుపాయాలను పరిశీలించారు. పోలీసులు అందించిన సమాచారంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహనతో పాటు పోలీస్ వ్యవస్థపై ఆసక్తి పెరిగిందని అధికారులు తెలిపారు.

## కొత్తగూడెం నియోజకవర్గంలో పాడైన రోడ్లను బాగు చేయాలి

**-తట్టెడు మట్టి పొయ్యని కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగాలి: కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 27( మన వార్తా ప్రతినిధి)** కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా గుంతలు పడ్డ రోడను బాగు చేయాలని కొతగూడెం మునిపల్ మాజీ చైర్మన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనలతో సోమవారం కొత్తగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి, గోధుమ వాగు బ్రిడ్జి పై పడ్డ గుంతల వద్ద పార్టీ శ్రేణులతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీ మీద పెట్టే శ్రద్ధ ప్రజా పాలన మీద లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 22 నెలల కాలం గడుస్తున్న పాడైన రోడ్ల వద్ద తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదని మండి పడ్డారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే పర్యటన ఉంటేనే రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు చేసి చేతులు దులుపుకుంటున్నారని చెప్పారు. శాశ్వత ప్రాతిపదికన రోడ్లకు మరమ్మతులు చేసిన దాఖలాలు లేవని అన్నారు. పాడైన రోడ్లను బాగు చేసి ప్రజల ప్రాణాలకు రక్షణ ఇవ్వాలని కోరారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామిని అమలు చేయలేదని, 6 గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను దగా చేశారని విమర్శించారు. కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, చదువుకునే విద్యార్థినికి స్కూటీలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, పెన్షన్ల పెంపు, మహిళలకు రూ.2500 వంటి ఎన్నో పథకాలు అమలు చేయడం లేదని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందని తెలిపారు. తక్షణమే రోడ్లను బాగు చేయకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అంబుల వేణు, లక్ష్మీదేవి పల్లి మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, పూర్ణచందర్ నాయక్, బాబుజానీ, మధు, నిజాం, హైమద్, అశోక్, రాసపల్లి శీను, సురేందర్, బాబా, అమన్, మనోజ్, యుగంధర్, చందు, షణ్ముఖ సాయి, అబ్బు, చందు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన మద్యం దుకాణాల డ్రా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**-అనుమతి లేకుండా మద్యం విక్రయించే అక్రమ దుకాణాలుబెల్ట్ షాపులు, నకిలీ మద్యం తయారీ కేంద్రాలపై ప్రత్యేక దాడులు...**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 27( మన వార్త ప్రతినిధి )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతన మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు కోసం నిర్వహించిన డ్రా కార్యక్రమం సోమవారం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్లో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పూర్తిగా అనుసరించి, మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించామని తెలిపారు. అభ్యర్థులందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు లాటరీ విధానంలో డ్రా నిర్వహించామని, ప్రతి దశలోనూ మానవీయ జోక్యం లేకుండా ప్రక్రియను పూర్తిచేశామని పేర్కొన్నారు. కార్యక్రమం మొత్తం సీసీటీవీ పర్యవేక్షణలో, వీడియో రికార్డింగ్తో, ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజల సమక్షంలో స్పష్టమైన నియమ నిబంధనల ప్రకారం నిర్వహించబడిందని తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన డ్రా కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటలకు ప్రశాంతంగా ముగిసిందని కలెక్టర్ వివరించారు. జిల్లాలో మొత్తం 3922 దరఖాస్తులు అందగా, 88 దుకాణాల లైసెన్సులు కేటాయించబడ్డాయని కలెక్టర్ వెల్లడించారు. మండలాల వారీగా లైసెన్సుల వివరాలను అధికారికంగా ప్రకటించారు. ఎంపికైన అభ్యర్థులు నిర్దేశిత కాలవ్యవధిలో లైసెన్స్ ఫీజులు చెల్లించి, షాపుల స్థాపనకు సంబంధించిన తదుపరి చర్యలు పూర్తి చేయాలని సూచించారు.మద్యం విక్రయం విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన నియమాలు, సమయాలు, పరిమితులు తప్పనిసరిగా పాటించాలని, వాటిని ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎక్సైజ్ శాఖ ప్రధాన లక్ష్యం ఆదాయం సమీకరణతో పాటు మద్యం నియంత్రణలో చట్టబద్ధమైన పద్ధతులను పాటించడం అని కలెక్టర్ పేర్కొన్నారు. అనుమతి లేకుండా మద్యం విక్రయించే అక్రమ దుకాణాలు, బెల్ట్ షాపులు, నకిలీ మద్యం తయారీ కేంద్రాలపై ప్రత్యేక దాడులు, సర్వేలు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు కూడా సామాజిక బాధ్యతతో ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై అధికారులకు సమాచారం అందించాలని కోరారు.డ్రా కార్యక్రమం ఎటువంటి గందరగోళం లేకుండా, సమగ్రమైన ఏర్పాట్లతో ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో అభ్యర్థులు, అధికారులు, సిబ్బంది అందరూ సహకరించినందుకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహమాన్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ కరంచంద్ సంబంధిత శాఖాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల పోలీస్ స్టేషన్ను పరిశీలించిన ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

**-పరిశుభ్రత, ప్రజా సేవ, సత్వర న్యాయంపైనే దృష్టి సారించాలని సూచన...**

**కోరుట్ల, అక్టోబర్ 27 ( మన వార్త ప్రతినిధి) :**జిల్లా కేంద్రంలో వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ సోమవారం కోరుట్ల పోలీస్ స్టేషన్ను సందర్శించి సమీక్ష నిర్వహించారు. స్టేషన్లోని రికార్డు నమోదులు, కేసుల దస్తావేజులు, ఫిర్యాదుల పరిష్కార స్థాయి, మరియు పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. ప్రతి శాఖ బాధ్యతా నిర్వహణపై సంబంధిత అధికారుల నుండి వివరణ తీసుకుని, ప్రజా సేవను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది తక్షణ స్పందనతో పాటు సత్వర న్యాయంపైన దృష్టి సారించాలన్నారు. ప్రజలు సులువుగా పోలీసులను సంప్రదించగల వాతావరణం ఉండాలని, ప్రతి ఫిర్యాదుకు సమయానుకూల స్పందన ఇవ్వడం ద్వారా ప్రజాభిమానాన్ని పెంచుకోవాలని సూచించారు. మహిళల భద్రతకు సంబంధించిన కేసులు ప్రాధాన్యతతో వ్యవహరించాలని, సైబర్ నేరాలు మరియు మాదక ద్రవ్యాల వ్యాప్తిని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ స్పష్టం చేశారు. రిసెప్షన్ విభాగంలో మహిళా కానిస్టేబుళ్ల పనితీరును పరిశీలించిన ఎస్పీ, స్టేషన్కి వచ్చేవారికి తగిన సలహాలు, సేవలు అందిస్తూ ప్రతి పిటిషన్కు రిసిప్ట్ ఇవ్వడం తప్పనిసరి చేయాలని ఆదేశించారు. ప్రజలతో మర్యాదపూర్వక ప్రవర్తన, సమయపాలన, మరియు క్రమశిక్షణపైన ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. స్టేషన్ పరిసరాల స్వచ్ఛతను పరిశీలిస్తూ ఎస్పీ, 5ఎస్ విధానం ప్రకారం సిస్టమాటిక్గా పనులు జరగాలని, ప్రతి సిబ్బంది తమ బాధ్యతను గౌరవంగా నిర్వర్తించాలన్నారు. నూతన టెక్నాలజీ వినియోగంపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా సేవా నాణ్యత మెరుగుపడుతుందని చెప్పారు. తనిఖీ అనంతరం ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. పచ్చదనం, పరిశుభ్రత పట్ల ప్రతి పోలీసు బాధ్యతతో వ్యవహరించాలని, పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాములు, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సీఐలు సురేష్, అనిల్ కుమార్, ఎస్సైలు చిరంజీవి, రామచందర్, శ్రీధర్ రెడ్డి, నవీన్, కిరణ్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## నేలమర్రి మాదావరం మధ్యలో బ్రిడ్జి పనులను త్వరగాతిన పూర్తి చేయాలి

**-నేలమర్రి నుండి ఇతర ప్రాంతాలకు స్కూల్ లోకి పోతున్న విద్యార్థులు ఆటోలు దిగబడి బడి మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది...**

**-తాత్కాలిక ఏర్పాటు చేసిన అప్రోచ్ రోడ్డు పై వాహనాల రాకపోకలకు ఇబ్బంది పడుతున్న ప్రజలు ...**

**-సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం...**



**కోదాడ అక్టోబర్ 27(మన వార్త ప్రతినిధి)**మునగాల మండల పరిధిలోని నేలమర్రి మాధవరం మధ్యలో ఏర్పాటు చేస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరగాతిన పూర్తిచేయాలని,అసంపూర్తిగా ఉండడంతో వాహనదారులు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని,వెంటనే బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం డిమాండ్ చేశారు.సోమవారం నేలమర్రి మాధవరం గ్రామాల మధ్య ఏర్పాటు చేస్తున్నా బ్రిడ్జి నిర్మాణం పనులు జరుగుతున్నందున పక్కన ఏర్పాటు చేసిన తాత్కాలిక అప్రోచ్ రోడ్డు సక్రమంగా లేకపోవడం మరమ్మతులు సరిగా చేయకపోవడం వలన వాహనాలు దిగబడు తున్నాయని బైకులు స్లిప్ అయ్యి కిందపడి దెబ్బలు తలుగుతున్నాయని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం అన్నారు.ప్రభుత్వ అధికారుల వెంటనే స్పందించి కాంట్రాక్టర్ స్పందించి అప్రోచ్ రోడ్డును సరి అయిన విధంగా చూడాలని, బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి అయ్యేవరకు వాహనదారులకు,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాత్కాలిక అప్రోచ్ రోడ్డును వేయాలని అన్నారు.

## రాకేష్ కిషోర్ పై వెంటనే దేశద్రోహం కేసు నమోదు చేయాలి....

**-సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి,ఆర్ గవాయి గారి పైన జరిగిన దాడి చేసిన రాకేష్ కిషోర్ ని అరెస్ట్ చేయాలి...**

**-నవంబర్ 1న చలో హైదరాబాద్...**

**ఎల్కతుర్తి అక్టోబర్ 27 మన వార్త ప్రతినిధి** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సిజెఐ గవాయి మీద



జరిగిన దాడిని ఖండిస్తూ ఈ రోజు ఎల్కతుర్తి మండల కేంద్రంలో అడ్డూరి అనిల్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి అనుభంద సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పిఎస్ హనుమకొండ జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ మరియు ఎంఎస్పి హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి మీద జరిగిన దాడి ముమ్మాటికీ కావాలని జరిగిన దాడి ఇది ఈ దాడి న్యాయ వ్యవస్థ భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై మరియు దళిత సమాజంపై జరిగిన దాడిగా భావించుకుంటాం. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఈ కేసును సుమోటగా తీసుకొని దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు .నవంబర్ 1న హైదరాబాద్ లో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనకు ఎల్కతుర్తి మండలం నుండి ప్రతి గ్రామ%శీ% నుండి బస్సులను ఏర్పాటు చేసుకొని అధిక సంఖ్యలో జనం తరలివచ్చి హైదరాబాదులో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు .ఈ సమావేశంలో..ఎమ్మార్పీఎస్ ఎల్కతుర్తి మండల -కో ఇన్చార్జి బొంకూరి కార్తీక్ మాదిగ,వెల్తుర్తి సురేష్ ఎంఆర్పిఎస్ మండల నాయకులు,దామర గ్రామ శాఖ అధ్యక్షులు గంగారపు రాజుమాదిగ, చింతలపల్లి ఉపాధ్యక్షులు శనిగారపు వంశీ మాదిగ, అడ్డూరి ప్రశాంత్,నారపాక రవీందర్,ఎర్రోళ్ల సతీష్ దాట్ల రవి తదితరులు పాల్గొన్నారు

## కౌకూర్ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రాధాన్యం



**ప్రశాంత్ విహార్, ప్రియదర్శిని ఎంక్లేవ్‌లలో రూ.81.8 లక్షల సి.సి. రోడ్ల పనుల ప్రారంభం.** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,అక్టోబర్ 27 మన వార్త: అల్వాల్ జిహెచ్ఎంసి 133 డివిజన్ మచ్చ బొల్లారం పరిధిలోని కౌకూర్ అభివృద్ధి కార్యక్రమాలకు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ముందుండి కృషి చేస్తున్నారు.కౌకూర్ పరిధిలోని ప్రశాంత్ విహార్ కాలనీలో రూ.40 లక్షలతో, అలాగే ప్రియదర్శిని ఎంక్లేవ్‌లో రూ.41.8 లక్షల వ్యయంతో సి.సి. రోడ్ల పనులను 133వ డివిజన్ కార్పొరేటర్ జితేందర్ నాథ్ ప్రారంభించారు.సుమారు ఆరు నెలల క్రితం, ప్రశాంత్ విహార్ వాసులు అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు సోషల్ యాక్టివిస్ట్ తుడిమేళ్ల మల్లికార్జున్ ని కలిసి వర్షాకాలంలో రోడ్లు దెబ్బతినడం, నీరు నిలవడం వంటి సమస్యలను వివరించారు. వెంటనే మల్లికార్జున్ పలు మార్లు కాలనీని పర్యటించి, పూర్తి ఆక్యుపెన్సీ ఉన్న వీధులను గుర్తించి, ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించి, జోనల్ కమిషనర్‌తో వ్యక్తిగతంగా మాట్లాడి పనులకు ఆమోదం పొందేలా చర్యలు తీసుకున్నారు.సి.సి. రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని, అభివృద్ధి పట్ల కృషి చేస్తున్న మైనంపల్లి హనుమంతరావుకి కృతజ్ఞతలు తెలిపారు. తరువాత తుడిమేళ్ల మల్లికార్జున్ కాలనీ వాసులతో కలిసి ఆర్మీ లైన్ గుండా ప్రవహించే వర్షపు నీటి మార్గాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, ముందుగా రైన్ స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మించడం అవసరమని సూచించారు. ఈ అంశంపై కూడా పలు మార్లు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నాయకత్వంలో జోనల్ కమిషనర్‌తో చర్చలు జరిగాయని, అలాగే ఎస్.సి. చెన్నా రెడ్డి స్వయంగా వచ్చి పరిస్థితులను పరిశీలించారని తెలిపారు.ప్రశాంత్ విహార్ కాలనీలో అభివృద్ధి పనుల పట్ల తాను ఎల్లప్పుడూ ముందుండి కృషి చేస్తానని మల్లికార్జున్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు గురునాథం, తివారి, రాజేంద్ర కుమార్, రామకృష్ణ, సుభేదార్ యాదవ్, వేణుగోపాల్, రవీంద్ర జైన్, జగదీశ్, పి.కె.పాత్ర, కాశీ బాబు, రాజేష్, సమ్రాట్, సాయి, లక్ష్మికాంత్, వెంకయ్య గౌడ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు అల్లి మల్లేష్, సయ్యద్ అస్లాం, కౌశల్ యాదవ్, శ్రీశైలం, ఆసిఫుల్లా ఖాన్, శివరాజ్, ఆర్.నరసింహ, నాగరాజు, బిక్షపతి, నక్క శివ, చందు, శ్రీకాంత్, హేమంత్, రాజు, సాయి, రాకేష్, సాదిక్, సలీమ్, ఆమీర్, వజాహాద్, రాజ్‌కుమార్, విజయ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన ప్రీతి రెడ్డి...



**నార్సింగి అక్టోబర్ 27( మన వార్త ప్రతినిధి )** నార్సింగి మండల పరిషత్ అభివృద్ధి అధికారి నూతన (ఎంపీడీఓ) గా వంగ ప్రీతి రెడ్డి సోమవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. ట్రైనింగ్ అనంతరం తొలి పోస్టింగ్ లో భాగంగా ప్రభుత్వం వంగ ప్రీతి రెడ్డి కి నార్సింగి మండలాన్ని కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేయగా సోమవారం ఆమె పదవీ బాధ్యతలను స్వీకరించారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన నూతన ఎంపీడీఓ కు కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీఓ మాట్లాడుతూ వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ మండల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తానని, అందుకు సంభందిత అధికారులు, మండల ప్రజలు సహకరించాలని అన్నారు. ఇదివరకు ఇక్కడ పని చేసిన ఎంపీడీఓ ఆనంద్ కొల్చారం మండలానికి బదిలీ పై వెళ్ళారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రిసీతక్క



**-మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి,నివాళులు అర్పించారు...**

**వెంకటాపూర(రామప్ప) మన వార్త ప్రతినిధి అక్టోబర్27** ములుగు జిల్లాలోని వెంకటాపూర్(రామప్ప)మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు-కూరేళ్ళ.రామాచారి సోదరుడు//కూరేళ్ల.రాజయ్య ఇటీవల విద్యుత్ ఘాతంతో మరణించగా రాజయ్య దశదిన కార్యక్రమానికి హాజరై,వారి కుటుంబాన్ని పరామర్శించి,చిత్రపటానికి పూలమాలవేసి,వారి కుటుంబసభ్యులకు ఆర్థికసాయం అందచేసి,ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి-సీతక్క ఈ కార్యక్రమంలో భాగంగా,,,జిల్లా అధ్యక్షులు-పైడాకుల.అశోక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్-బానోత్.రవిచందర్,మార్కెట్ కమిటీ చైర్మన్-రేగా.కల్యాణి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు-బైరెడ్డి.భగవాన్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్-బండి.శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి-మిల్కూరి.ఐలయ్య,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు-కట్టెకోళ్ల.వెంకటేష్ యాదవ్,NSUI జిల్లా అధ్యక్షులు-మామిడిశెట్టి.కోటి,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు-జాకీర్,గ్రామకమిటీ అధ్యక్షులు-చెన్నోజు.శ్రీనివాస్,యూత్ గ్రామ అధ్యక్షులు-అన్నబోయిన.రాజు,మాజీ MPP-బుర్ర.సమ్మయ్య,PACS చైర్మన్-మాడుగుల.రమేష్,మరియు సీనియర్ నాయకులు-కాగితపు.రవి,గొల్లేన.వెంకటేష్ మరియు జిల్లా మండల నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## పెబ్బేరునుండి వనపర్తికి వెళ్లే బీటీ రోడ్ విస్తరణ పెండింగ్ పనులు పూర్తిచేయాలి



**-బిఆర్ఎస్ పార్టీ పెబ్బేరు పట్టణ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి...**

**పెబ్బేరు.అక్టోబర్ 27 ( మన వార్త ప్రతినిధి)**పెబ్బేరు పట్టణంలో నిధులు ఉన్న ఆగిపోయిన పనులను వెంటనే చేపట్టాలి పెబ్బేరు నుండి వనపర్తికి పోవు బీటీ రోడ్డు డ్రైనేజీ సెంట్రల్ లైటింగ్ కరెంటు స్తంభాలా షిఫ్టింగ్ పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలి, వనపర్తి రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి. విలేకరుల కాలనీ నుండి వనపర్తి రోడ్డు వరకు గల 6 ఎకరాల 30 గుంటలలో లేఅవుట్ డెవలప్మెంట్ చేసి రోడ్ల విస్తరణలో ఇల్లు కోల్పోయిన బాధితులకు ప్లాట్ల పట్టాల పంపిణీ చేయాలి, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ డెవలప్మెంట్ చేపట్టాలి వెంటనే ప్రారంభించాలి,ఆగిపోయిన మున్సిపల్ వాహనాలను వెంటనే వాడుకలోకి తేవాలి,ఆగిపోయిన మున్సిపల్ ఫిల్టర్ వాటర్ ప్లాంట్లను రిపేర్ చేసి వెంటనే వాడుకలోకి తేవాలి,మున్సిపల్ షాంపింగ్ కాంప్లెక్స్ మరియు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లకు అగ్రిమెంట్ అయిన పనులను వెంటనే చేపట్టాలి, మున్సిపాలిటీ క్రీడా మైదానాన్ని వాడుకలోకి తేవాలి,ఇట్టి కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కరుణ శ్రీ వైస్ చైర్మన్ కర్రే స్వామి.సత్యరెడ్డి పెద్దింటి వెంకటేష్.కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి.పార్వతి.గోపి బాబు రామకృష్ణ.మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పున్నా విస్వరూపం సుదర్శన్ రెడ్డి శంకర్ నాయుడు గట్టయ్య సొప్పరి బీచ్పల్లి సాయిరెడ్డి మేకల ఎల్లయ్య సురేష్ పర్వతాలు శాంతన్న వేణు ప్రకాష్ మహాదేవుడు మధు మొగులయ్య బసరాజు గౌడ్ నరేష్ వడెరమేష్ వీరస్వామి జ్యోతి భారతి అఖిల్ చారి నాగిరెడ్డి వేణు రాజు సీకే రాము రమేష్ ఉమ్మడి మండల బిఆర్ఎస్ నాయకులు మరియు శ్రీరంగాపూర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ పర్వతాలు, జానంపేట తాజా మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## గొంతెండుతోంది - తాగునీటి సమస్య తీర్చండి కలెక్టర్ సార్...




**-అధికారుల మొద్దు నిద్రపై తక్షణమే చర్య తీసుకోండి...**

**-బిసి పొలిటికల్ జేఏసీ మదనాపురం అధ్యక్షులు బి.మహేందర్ నాయుడు...**

**దేవరకద్ర,అక్టోబర్27(మన వార్త ప్రతినిధి)**తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని,అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని బిసి పొలిటికల్ జేఏసీ మదనాపురం మండల అధ్యక్షులు బి.మహేందర్ నాయుడు వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ కు మొరపెట్టుకున్నారు.వనపర్తి జిల్లా ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తాగునీటి సమస్యలపై వివరించి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రైతులు హమాలీలకు ప్రతి సీజన్ లో తాగేందుకు చుక్క నీరు రావడం లేదని,దీంతో దాహార్తితో అల్లాడుతున్నామన్నారు.ఈ సమస్యను అధికారులకు పలుమార్లు తెలిపినా పట్టించుకోలేదన్నారు.రామన్ పాడు ప్రాజెక్టు ద్వారా తాగునీటి సమస్య గత ఎనిమిది నెలల నుండి త్రాగునీరు సమస్య ఏర్పడిందని కోరారు. ఎన్నోసార్లు అధికారులకు మొరపెట్టుకున్న కూడా స్పందించడం లేదని, అధికారులపై దృష్టి సారించాలని కోరారు.అధికారులు విధులకు హాజరు కాకుండా ఇష్టరాజ్యంగా హాజరవుతున్నారని తెలిపారు. రెండు మూడు రోజులలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం కానుందని,అజ్జకొల్లు,రామన్ పాడు గ్రామం నుండి వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తారని తెలిపారు. చొరవ తీసుకోని పరిష్కారం చేయాలని కోరారు.మంచినీటి సమస్య పరిష్కరించకపోతే రైతులతో బీసీ పొలిటికల్ ఆధ్వర్యంలో సమస్య పరిష్కరించే వరకు పోరాడుతామని ఆరోపించారు.వనపర్తి అదనపు కలెక్టర్ స్పందిస్తూ డిఎస్ఈ,సూపరెడ్డెంట్,ఇంజనీరింగ్ అధికారుల్ని పిలిపించి తొందరగా త్రాగునీటి సమస్య తీర్చాలని ఆదేశించారు.

## ప్లాస్టిక్ రహిత భద్రాచలం మనందరి ఆరాధనగా మారాలి



**-భద్రాచల పుణ్యభూమిని పరిశుభ్రంగా ఉంచడం మనందరి నిత్య కర్తవ్యం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ మరియు సబ్ కలెక్టర్ మ్రిణాలి శ్రేష్ట...**

**భద్రాచలం టౌన్, అక్టోబర్ 27. ( మన వార్త ప్రతినిధి).**భద్రాచలం, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయం నకు ప్రతిరోజు వేలాది భక్తుల భక్తి ప్రవాహంతో నిండిపోతుంది. ఈ పవిత్ర గోదావరి తీరం మనందరికీ ఆధ్యాత్మిక శాంతిని ప్రసాదించే ప్రదేశం. కానీ, ఆ పవిత్రతను కాపాడే బాధ్యత మనందరిపై ఉంది. భక్తి పరిశుభ్రతలోనూ ప్రతిబింబించాలి. సోమవారం నాడు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, సబ్ కలెక్టర్ మ్రిణాలి శ్రేష్ట ఆధ్వర్యంలో జరిగిన ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ కార్యక్రమం చేయుట జరిగినది. భక్తులే కాకుండా డిగ్రీ కళాశాల విద్యార్థులు, గ్రామపంచాయతీ సిబ్బంది కలిసి కరకట్ట ప్రాంతాన్ని శుభ్రపరిచారు. ఈ సంఘటన భద్రాచలం ప్రజలకు ఒక స్ఫూర్తిదాయక పాఠం “మన పట్టణం మన బాధ్యత” అనే సత్యాన్ని గుర్తు చేసింది. ప్లాస్టిక్ సంచులు, వ్యర్థ పదార్థాలు కరకట్ట ప్రాంతాల్లో వేయకూడదనే బి. రాహుల్ సూచన ప్రజలందరూ గుండె లోతుల్లో నిలుపుకోవాలి. చెత్తను సక్రమంగా గ్రామపంచాయతీ ట్రాక్టర్‌లో వేయడం చిన్న పని అనిపించవచ్చు, కానీ అదే పరిశుభ్రమైన భద్రాచలానికి మార్గం చూపుతుంది. భద్రాచలం వంటి తీర్థక్షేత్రం శుభ్రంగా, పచ్చగా ఉండడం మనందరి కల కావాలి. పుణ్య స్నానానికి వచ్చే ప్రతి భక్తుడు ప్లాస్టిక్ వాడకాన్ని మానుకోవాలి. పచ్చదనాన్ని పెంచుతూ, పరిశుభ్రతను పరిరక్షిస్తూ భక్తి సేవతో భద్రాచలాన్ని మరింత ఆభరణంగా తీర్చిదిద్దుదాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ చైతన్య, భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్, గ్రామపంచాయతీ ఇఓ శ్రీనివాస్, డిగ్రీ కళాశాల విద్యార్థులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన ధాన్యంను పత్తిని కొనుగోలు చేస్తాం...

**-మరో 2,3 రోజులు వర్షాలు..రైతులు ధాన్యం విషయంలో జాగ్రత్త వహించాలి...**

**-ధాన్యం సేకరణ విషయంలో ఇబ్బందులు పెడితే కేసులు పెడతాం...**

**-హెచ్చరికలు జారీ చేసిన రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 27 / మన వార్త జిల్లా ప్రతినిది.**రైతుల పండించిన ధాన్యాన్ని ఏ యొక్క గింజ కూడా



వదలకుండా ధాన్యం, పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని రోడ్లు , భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమ వారం రోజు కలెక్టరేట్ మీటింగ్ హల్ లో ధాన్యం కొనుగోలు , పత్తి కొనుగోలు కేంద్రాల పై సమీక్ష సమావేశంలో భువనగిరి ఎం.పి చామల కిరణ్ కుమార్ రెడ్డి , ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య , జిల్లా కలెక్టర్ హనుమంత రావు , రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , ఏ.సి. పి రాహుల్ రెడ్డి , సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ జిల్లా లో 329 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా లో సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కోసం అంచనా వేయడం జరిగిందని , అలాగే పత్తి కూడా 90 లక్షల క్వింటాల పత్తి వస్తుందని అంచనా వేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఎటు వంటి అలసత్వం వహించ రాదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు ఉండటానికి వీలు లేదని అన్నారు. ధాన్యం వచ్చిన వెంటనే రెండు పూటలా లోడింగ్ చేసి ఎప్పుడు వచ్చిన ధాన్యాన్ని అప్పుడే పంపాలన్నారు. రైతులు టార్పలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మిల్లర్లు ధాన్యం సేకరణ విషయం లో ఇబ్బందులు పెడితే కేసులు పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , జిల్లా గ్రామీనాభివృద్ధి అధికారి నాగిరెడ్డి , జిల్లా సివిల్ సప్లై జిల్లా మేనేజర్ హరి కృష్ణా , సివిల్ సప్లై అధికారి రోజా రాణి , వ్యవసాయ అధికారి రమణారెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# లోపాల పుట్ట ఎన్ ఎచ్ - 163



**-నాణ్యతలేమితో గుంతలు పడ్డ జాతీయ రహదారి....**

**-ప్రమాదాలబారిన పడుతున్న వాహనదారులు...**

**వాజేడు అక్టోబర్ 27 మనవార్త** ఏళ్లతరబడి చెక్కుచెదరకుండా ఉండాల్సిన జాతీయ రహదారి పనులు పూర్తికాకముందే గుంతలు పడ్డాయి. ధనర్జనే ధ్యాయంగా నాణ్యతకు తిలోదాకాలిచ్చింది రాఘహ సంస్థ. కేంద్ర ప్రభుత్వం జగన్నాధపురం గ్రామం నుండి చెరుకూరు గ్రామం వరకు 120 కోట్ల రూపాయలు 11 కిలోమీటర్ల జాతీయ రహదారి నిర్మాణానికి మంజూరు చేసింది. చెరుకూరు నుండి పెద్దగొల్లగూడెం మధ్యలో జాతీయ రహదారి నిర్మించిన మూడు నెలల్లోనే గుంతలు, కుంగిపోవడం, పగుళ్ళ ఏర్పడ్డాయి. రాఘహ సంస్థ త్వరగా పనులు పూర్తి చేయాలనే ఉద్దేశంతో రోలింగ్, క్యూరింగ్ సరిపోయేంత చేయకపోవడంతో ఎన్ ఎచ్ పై గుంతలు పడ్డాయాని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఛత్తీస్గఢ్ రాష్ట్రం నుండి హైదరాబాద్ వెళ్లే వాహనదారులు, ప్రయాణికులు జాతీయ రహదారిపై గుంతలు, కుంగిపోవడంతో వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని హైవే పనులు నాణ్యతతో పూర్తిచేయించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## 10 కోట్లతో తహసిల్దార్ ఎంపీడీవో పోలీస్ భవనాలకు శంకుస్థాపన....

**-పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 27 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలంలో 10 కోట్ల రూపాయలు వయ్యంతో తహసీల్దార్ , యంపిడిఓ , పోలీస్ భవనాలకు రోడ్లు , భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. సోమ వారం రోజు మోటకొండూర్ మండలంలో వివిధ పనులకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మోటకొండూర్ మండలంలో నూతన భవనాల శంకుస్థాపనలే కాకుండా దాదాపు 250 కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రోడ్లు కూడా మంజూరు చేయడం జరిగిందని టెండర్లకు కూడా పిలవడం జరిగింది. మోటకొండూర్ మండలానికి వివిధ గ్రామాల నుండి డబుల్ రోడ్లు మంజూరు చేయడం జరిగింది. కొలనుపాక బ్రిడ్జి పనులు కూడా మొదలు అయ్యాయన్నారు. చెరువులు నింపేందుకు కాంట్రాక్టర్లు మధ్యలో వదిలి పెట్టి పోతే ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య మిషన్ లు పెట్టించి 90 చెరువులు నింపి రైతులకు సాగు నీరు అందించిన ఘనత బీర్ల ఆయిలయ్య అని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి నల్ల వచ్చే విధంగా నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రజా పాలనలో బాగంగా ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ ఒక పండుగ వాతావరణంలో జరుగు తుందన్నారు. ప్రతి లబ్ధిదారునికి 5 లక్షలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రభుత్వం వచ్చాక 10 లక్షలకు చేయడం జరిగిందన్నారు. పేద ప్రజలందరూ కడుపు నిండా అన్నం తినాలనే గొప్ప ఆలోచనతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కొన్ని గ్రామాల్లో గూడాలు ఉంటాయి అక్కడ డీలర్లు ఉండరు కాబట్టి సిబ్బంది ద్వారా వాళ్ళకి సన్న బియ్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉచిత బస్సు సౌకర్యం , పి. ఏ.సి.ఎస్ కొనుగోలు కేంద్రాలు , పెట్రోల్ బంకులు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఆలేరు నియోజక వర్గం అభివృద్ధిలో అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా మోట మండలంలో డబుల్ రోడ్డు నిర్మాణం కు నిధులు మంజూరు అయ్యాయన్నారు. మహిళలకు 36 కోట్లు బ్యాంకు లింకేంజి ద్వారా ఇచ్చామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేపట్టాలన్నారు. అనంతరం మోటకొండూరు మండలానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల పత్రాలు అందజేశారు. తదుపరి మోట కొండూర్ మహిళ సంఘాలకు మహిళ సమైక్య ద్వారా 13.73 కోట్ల చెక్కును మంత్రి చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు , మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి , విమల వెంకటేష్ , భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి , పిడి డిఆర్డిఏ నాగిరెడ్డి , పిడి హౌసింగ్ విజయ సింగ్ , ఎమ్మార్వో , దివ్యవాణి , ప్రజా ప్రతినిధులు , లబ్ధిదారులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# సహకార సంఘం అక్రమాలపై కలకలం..



**-జిల్లా అధికారికి సభ్యుల ఫిర్యాదు...**


**ఇల్లంతకుంట,అక్టోబర్ 27 (మన వార్త ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని సహకార సంఘంలో భారీ స్థాయిలో అవకతవకలు చోటుచేసుకున్నట్లు సభ్యులు ఆరోపించారు. ఖరీఫ్ 2021 నుండి ఖరీఫ్ 2024 సీజన్‌ల వరకు సెంటర్ల నిర్వహణలో జరిగిన అక్రమాల కారణంగా సంఘం దాదాపు రూ. 95 లక్షల పైగా నష్టపోయిందని సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జిల్లా సహకార అధికారికి ఫిర్యాదు సమర్పించారు. ఫిర్యాదును స్వీకరించిన జిల్లా సహకార అధికారి, ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి న్యాయం చేస్తానని, అక్రమాలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పాలకవర్గ సభ్యులు చల్ల నవీన్ రెడ్డి, గన్నెరం వసంత నర్సయ్య, మాజీ పాలకవర్గ సభ్యులు నాయని నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదికి అండగా బార్ కౌన్సిల్



**కోదాడ అక్టోబర్ 27(మన వార్త ప్రతినిధి)** న్యాయవాదులకు బార్ కౌన్సిల్ అండగా ఉంటుందని కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సిహెచ్ లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు. కోదాడ కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన యాతాకుల క్రాంతి కుటుంబానికి అండగా నిలిచారు. బార్ కౌన్సిల్ నుంచి మంజూరైన రూ. 6.15 లక్షల చెక్కును సోమవారం కోదాడ కోర్ట్ లో కుటుంబ సభ్యులకు అందజేశారు.

## పురపాలకసిబ్బంది తో రివ్యూసమావేశంతీసుకున్న పుర కమీషనర్ మెహెముద్ షైక్



**కల్వకుర్తి. అక్టోబర్ 27 మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని పురపాలక కార్యాలయం లో సిబ్బంది అందరికి రివ్యూ సమావేశం ఏర్పాటు చేసి సిబ్బంది కి తగు సూచనలు చేయటంజరిగింది. కల్వకుర్తిపట్టణ పరిధిలో పూర్తిగా 100% ఆస్తి పన్ను, నీటి కుళాయి పన్నులు వసూలు చేయాలనీ, షాపుల అద్దె పూర్తిగా వసూలు చేయాలనీ రెవిన్యూవిభాగంవారికిఆదేశించారు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలు పూర్తిగా ఆన్లైన్ లో జియోటాగ్ చేయాలనీ వార్డు ఆఫీసర్స్ కు ఆదేశించడం జరిగింది. కల్వకుర్తి పట్టణంలో మాంసం విక్రయదారులు పశువధ శాలలో మాత్రమే క్లీనింగ్ చేసుకోవాలని తెలియజేశారు. పట్టణ పరిధిలో నీటి కుళాయి కనెక్షన్స్ ఆన్లైన్ లోపొందుపరిచాలని, అనుమతి లేని నీటి కుళాయి కనెక్షన్స్ గుర్తించి వాటికి పెనాల్టీ విధించాలని ఏ. ఈ. ఈ. కి ఆదేశించడం జరిగింది. జనన మరణ ధ్రువీకారణ పత్రాలకు వచ్చిన దరఖాస్తులను వెంటనే ఆన్లైన్ లో పొందుపరిచలని సెక్షన్ వారికి ఆదేశించడం జరిగింది. ఆసరా పెన్షన్స్ వెరిఫికేషన్ చేయాలనీ, స్పౌస్ పెన్షన్స్ వెంటనే ఆన్లైన్ లో పొందుపరిచలని, పెన్షన్ లబ్ధిదారులు ఎవరైనా మరణిస్తే, వెంటనే తొలగించాలని ఆదేశించారు. వీధి విక్రయ దారుల సర్వే పూర్తిచేసి, వారికి గుర్తింపు కార్డులు జారీ చేయాలనీ, బ్యాంకు లింకేజీ లు పెంచాలని మెప్మ వారికి ఆదేశించారు. పట్టణ పరిధిలో ఇంటింటికి తిరుగుతూ తడి, పొడి చెత్తలను వేరు వేరుగాకలెక్ట్ చేయాలనీ, పట్టణం లో ఎక్కడ కూడా చెత్త కనపడకుండా స్వీపింగ్ చేయాలనీ, మురికి కాలువలను శుభ్రపరచాలని సానిటరీ ఇన్స్పెక్టర్ కు ఆదేశించారు. ఇట్టి సమావేశం నందు ఏ. ఈ. ఈ. షేబ్బీర్ అహ్మద్, మేనేజర్ వి. ఎల్. పి. రాజకుమారి నోరి, సానిటరీ ఇన్స్పెక్టర్ రంగన్న, అకౌంటెంట్ రమేష్, ఈ. ఈ. శివ, వార్డు ఆఫీసర్స్, బిల్ కలెక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులతో అమర్యాదగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు...



**-తూకంలో మోసం చేస్తే సహించేది లేదు...**

**-తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి...**

**చేగుంట అక్టోబర్ 27( మన వార్త ప్రతినిధి)** చేగుంట మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వద్ద కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి సమావేశం నిర్వహించి పలు సూచనలు సలహాలు అందజేశారు, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, వర్షాలు కురుస్తున్న సమయంలో సరిపడా టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల ఇన్చార్జి లకు తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి సూచించారు, కొనుగోలు కేంద్రాల వద్ద మార్కెట్ కమిటీ నుండి సరఫరా చేసిన కాంటలనే వాడాలని రైతులతో మర్యాదగా ప్రవర్తిస్తూ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, తూకంలో మోసం జరిగితే సహించేది లేదని రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుంది కాబట్టి రైతులు కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులు రైతుల కోసం అన్ని వసతులు కల్పించాలని తెలిపారు, రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని సీరియల్ ప్రకారం తీసుకోవాలని రైతులు విక్రయించిన ధాన్యాన్ని వెంటనే ట్యాబ్లో అప్లోడ్ చేయాలని రైతులకు త్వరగా డబ్బులు ఇప్పించేందుకు కృషి చేయాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివప్రసాద్ ఎంపీడీవో చిన్నారెడ్డి, మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్, ఏపిఎం దుర్గాప్రసాద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, ఐకెపి, పిఎసిఎస్, సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి నృత్య పోటీలలో ప్రసంగి డాన్స్ స్టూడియో విద్యార్థులు ఘనవిజయం...




**జమ్మికుంట, అక్టోబర్ 27( మన వార్త ప్రతినిధి):** రాష్ట్రస్థాయి నృత్య పోటీలలో ప్రసంగి డాన్స్ స్టూడియో విద్యార్థులు అద్భుత నాట్యాన్ని ప్రదర్శించి, లియాప్రసంగి టీమ్ ద్వితీయ బహుమతి, ప్రసంగి, స్నికిత ప్రథమ బహుమతి, స్నికితకు సోలో విభాగంలో ద్వితీయ బహుమతి, నాట్య ప్రసంగికి గెలుపొందారు. కరీంనగర్ సన్‌షైన్ కల్చరల్ అకాడమీ 25వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి నృత్య పోటీలలో జమ్మికుంటకు చెందిన ప్రసంగి డాన్స్ స్టూడియో అండ్ ఫిట్‌నెస్ సెంటర్ విద్యార్థులు అద్భుత ప్రతిభను ప్రదర్శించి పలు విభాగాలలో విజయాలను సాధించారు. ప్రసంగి మరియు స్నికిత కలిసి ప్రదర్శించిన సీనియర్ డ్యూయెట్ నృత్యం ప్రథమ బహుమతి ని సాధించారు. అదే విధంగా, స్నికిత పాల్గొన్న జూనియర్ సోలో డాన్స్ విభాగంలో ద్వితీయ బహుమతి తో పాటు నగదు బహుమతి ని కూడా అందుకుంది. లియాప్రసంగి, ప్రకృతి, రసగ్న, సుధీక్ష, లాస్య లతో కూడిన లియాప్రసంగి టీమ్ అద్భుతమైన ప్రదర్శనతో జూనియర్ గ్రూప్ డాన్స్ విభాగంలో ద్వితీయ బహుమతి ని గెలుచుకుంది. నాట్య ప్రసంగి సబ్ జూనియర్ సోలో విభాగంలో ప్రత్యేక నృత్య ప్రదర్శన కు ఎంపికై అందరి ప్రశంసలు అందుకుంది. అక్టోబర్ 25న కరీంనగర్ కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించిన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అనేక బృందాలు, కళాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. అకాడమీ డైరెక్టర్ గజ్జెల ధర్మేందర్ విజేతలను అభినందిస్తూ, యువ కళాకారులు సాంస్కృతిక రంగంలో ప్రతిభను మరింత అభివృద్ధి చేసుకోవాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా న్యూ మిలినియం స్కూల్, జమ్మికుంట చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి, మరియు ప్రిన్సిపాల్ వరుణ్ రెడ్డి, లియాప్రసంగి, నాట్య ప్రసంగి బృందాలకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల కృషి, ప్రతిభ, మరియు సాంస్కృతిక చైతన్యాన్ని ప్రశంసిస్తూ, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రసంగి డాన్స్ స్టూడియో అండ్ ఫిట్‌నెస్ సెంటర్ మేనేజర్, ప్రొప్రైటర్ శ్రీలత, డాన్స్ మాస్టర్లు ప్రసంగి, రాజేష్ లు విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు కష్టపడి సాధించిన ఫలితాన్ని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ ఏన్. శ్రీలత మాట్లాడుతూ, "మన జమ్మికుంట ప్రాంతం నుండి రాష్ట్రస్థాయి నృత్య పోటీల్లో పాల్గొని విజయం సాధించడం ఎంతో గర్వకారణం అని చెప్పారు. ఇటువంటి పోటీలు మన పట్టణానికి గౌరవాన్ని తెస్తాయనిహొతెలిపారు.

# వ్యాపారులకు అండగా ఉంటాము ఆదరించండి..




**కరీంనగర్,అక్టోబర్27( మన వార్త ప్రతినిధి):** అర్బన్ బ్యాంకు నిర్వహణలో వ్యాపారుల పాత్ర కీలకమనీ, నీతిమంతమైన సేవలందించేందుకు తమ ప్యానెల్ కు వ్యాపార వాణిజ్య ప్రతినిధులు మద్దతుగా నిలిచి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో వ్యాపారస్తుల సహకారం ఎంతో అవసరమని తమ ప్యానెల్ ను దీవించాలని కోరారు. వ్యాపారులకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు. ఇటీవల మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆశీస్సులు తీసుకొని మీ ముందుకు వచ్చామని తెలిపారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ లోని ప్రముఖ వాణిజ్య వ్యాపార ప్రాంతాలైన టవర్ సర్కిల్ ప్రకాశం గంజి శాస్త్రి రోడ్ లో వెలిచాల రాజేందర్ రావు అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులతో కలిసి ప్రచారం నిర్వహించారు. వర్తకులు, వ్యాపారస్తులు వివిధ రంగాల్లో నిష్ణాత్ములైన ప్రముఖులను రాజేందర్ రావు కలిసి అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో తమ ప్యానెల్ కు మద్దతు తెలిపాలని విజ్ఞప్తి చేశారు. ఎందుకోసం తమ ప్యానల్ ను గెలిపించాలో వారికి పూర్తిగా అవగాహన కల్పించారు. పెద్దలు అండగా నిలుస్తామని ముందుకు వస్తున్నారని ఇది తమకెంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. ఎక్కడికి వెళ్లినా అర్బన్ బ్యాంక్ ఓటర్లు బ్రహ్మరథం పడుతున్నారని తమ ప్యానెల్ అత్యధిక మెజార్టీతో గెలుపు ఖాయమని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులు మూల వెంకట రవీందర్ రెడ్డి, ఇ లక్ష్మణ్ రాజు, అనురాసు కుమార్, వజీర్ అహ్మద్, ఉయ్యాల ఆనందం, చిందం శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, మన్నె అనంత రాజు, మునిఫల్లి ఫణిత, దామెర శ్రీలత రెడ్డి మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీపీఎస్ కావ్య కనుసన్నల్లో మార్వాడీల భారీ అక్రమ నిర్మాణం




**-అక్రమ నిర్మాణాల కోసం టీపీఎస్ కావ్యను కలిస్తే చాలట...**
**-అనుమతులు లేకుండానే ఎన్ని అంతస్తులైనా కట్టుకోవచ్చట...**

**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, అక్టోబర్ 27, మనవార్త** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 1వ డివిజన్ లోని చెంగిచెర్ల మెయిన్ రోడ్డు లో మార్వాడీల అక్రమ నిర్మాణానికి సహకరిస్తున్న టిపిఎస్ కావ్య. బోడుప్పల్ లో ఏదైనా అక్రమ నిర్మాణం చేపట్టాలంటే టిపిఎస్ అధికారిని కలిస్తే చాలట. ఎన్ని అంతస్తులైనా అక్రమంగా నిర్మించుకోవచ్చనే గుసగుసలు వినిపిస్తున్నాయి. లక్షల్లో జీతాలు తీసుకుంటూ బాధ్యతలు మరిచి సదరు అక్రమ నిర్మాణదారునికి సహకరిస్తుండగా యదేచ్ఛగా నిబంధనలకు విరుద్ధంగా అనుమతులకు మించి అంతస్తులు అక్రమంగా నిర్మిస్తున్నాడు. టౌన్ ప్లానింగ్ అధికారుల వద్ద అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ వారు ఈ అక్రమ నిర్మాణాల పై చర్యలు ఎందుకు తీసుకోలేకపోతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. టీపీఎస్ అధికారికి ఈ అక్రమ నిర్మాణం వద్ద నుండి పెద్ద మొత్తంలో ముడుపులు అందాయని అందుకే వారు మౌనం వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. టీపీఎస్ అధికారీ బాధ్యతగా ఉన్నట్టయితే ఇలాంటి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుని ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా చేయాలే తప్ప ఇలా అక్రమ సంపాదనకు పాల్పడడం హేయమైన చర్య అని ప్రజలు ఛీ కొడుతున్నారు. ప్రజలు కట్టిన పన్నులను లక్షల్లో వేతనాలుగా తీసుకుంటూ ప్రభుత్వం కోసం ప్రజల కోసం పనిచేయాలే తప్ప వ్యక్తిగత ఆదాయం కోసం పనిచేయడం ఎంతవరకు సబబు అని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా టీపీఎస్ అధికారీ నిజంగా బాధ్యత కలిగిన అధికారే అయితే తనపై ఉన్న మచ్చను తొలగించుకొని వెంటనే ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## మృతిని కుటుంబానికి పరామర్శ..

**జమ్మికుంట, అక్టోబర్ 27( మన వార్త ప్రతినిధి):**మృతి చెందిన కుటుంబాన్ని ఇళ్ళందకుంట దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు పరామర్శించారు. గత కొద్దిరోజుల క్రితం మఱ్రివానిపల్లి గ్రామంలో జిల్లెల్ల మల్లారెడ్డి అనారోగ్యం తో మృతి చెందగా ఇళ్ళందకుంట శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు మృతిని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మనోధైర్య కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంజీవరెడ్డి ధర్మకర్త పరమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్, మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి , గోపాల్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు వీరారెడ్డి, రాజీ రెడ్డి,భూంరెడ్డి, మైనారిటీ నాయకులు పాషా తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..



**జమ్మికుంట, అక్టోబర్ 27( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో జమ్మికుంట పాత వ్యవసాయ మార్కెట్ లో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్నా సదానందం తో కలిసి ప్రారంభించారు. చైర్మన్ పొనగంటి సంపత్ మాట్లాడుతూ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని కోరారు. ధాన్యంలో తేమశాతం 17కి మించకుండా ఉండాలని,ఆరబెట్టి తాలు, మట్టి లేకుండా ఉండే విధంగా చూడాలన్నారు. తూకం వేసి ఆన్లైన్ లో అప్లోడ్ చేయగానే 24గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయన్నారు. ఎ గ్రేడ్ మద్దతు ధర రూ. 2389, సాధారణ రకం రూ. 2369 ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వడ్లకు రూ. 500 బోనస్ వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్లు, మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, ఎరబెల్లి రాజేశ్వర్ రావు, మార్కెట్ డైరెక్టర్, మాజీ కౌన్సిలర్ పొనగంటి రాము, మార్కెట్ కార్యదర్శి ఆర్ మల్లేశం, సీఈఓ రవీందర్, ఏఓ ఖాదర్ హుస్సేన్, రైతులు, సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.


## పేకాట ఆడుతున్న వ్యక్తుల అరెస్ట్

**-నగదు స్వాధీనం-వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం...**

**వేములవాడ అక్టోబర్ 27 ( మన వార్త ప్రతినిధి )** వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేట్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులు రామ్ రెడ్డి, రవీందర్, శ్రీనివాస్ మరియు దేవయ్య లను అదుపులోకి తీసుకున్నట్టు ఎస్సై వెంకట్రాజం తెలిపారు. పేకాట ఆడుతున్న సమాచారం మేరకు హన్మాజిపేట్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తుల ను అదుపులో కి తీసుకొని వారి వద్ద నుండి 40, 210/- రూపాయలు మరియు ప్లే కార్డ్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయటం జరిగింది.



### పల్లె పల్లెకు ప్రణవ్ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో సమస్యల పరిష్కారాణికి కృషి



**జమ్మికుంట, అక్టోబర్ 27( మన వార్త ప్రతినిధి ):** గ్రామాల్లో సమస్యలపై ఎక్కడా రాజీపడవద్దని, సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధిగా ఉందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం రోజున పల్లె పల్లెకు ప్రణవ్ కార్యక్రమం ద్వారా ఇల్లందకుంట మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. పర్యటనలో భాగంగా మండల వ్యాప్తంగా రూ 6,28,000 విలువ చేసే 19 సీఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామాల్లోని లబ్ధిదారులకు అందజేశారు. చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు త్వరితగతిన బ్యాంక్ లో డిపాజిట్ చేసుకోవాలి కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు. కోవర్ట్,గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా కష్టపడి పనిచేస్తే ఎంపీ,ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ విధంగా జిల్లాలో మొదటి స్థానంలో వచ్చామో రాబోయే స్థానిక పోరులో హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కృషితో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. పనులు ఎలా జరుగుతున్నాయి,ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందిస్తామని ఎలాంటి ఆలస్యం చేయకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను కోరారు. పలువురు వృద్ధులు ప్రణవ్ ను చూసి ఆయన్ను కలవడానికి ఉత్సాహం చూపెట్టారు. వారి తాత వొడితల రాజేశ్వర్ రావు తో ఉన్న అనుభవాలను ప్రణవ్ తో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు మాజీ మంత్రి హరీష్ రావు క్షమాపణలు చెప్పాలి



**-ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి..**

**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, అక్టోబర్ 27, మనవార్త.** మాజీ మంత్రి బిఆర్ఎస్ సిద్దిపేట్ ఎమ్మెల్యే హరీష్ రావు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు క్షమాపణలు చెప్పాలని ఓయూ జెఏసి చైర్మన్ కొత్తపల్లి తిరుపతి డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే హరీష్ రావు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ క్యాబినెట్ ను అవమానపరుస్తూ మాట్లాడట%శీ% అత్యంత బాధాకరమని కొత్తపల్లి తిరుపతి మండిపడ్డారు. క్యాబినెట్ అంశాలను బహిరంగంగా చర్చిద్దాం అంబేద్కర్ విగ్రహం దగ్గరికి రమ్మని ఎమ్మెల్యే హరీష్ రావుకు ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ సవాల్ విసిరారు. చర్చకు రాకుండా హరీష్ రావు వారి ఎమ్మెల్యేను పంపిస్తామని చెప్పడం సిగ్గుమాలిన చర్య అని అభిప్రాయపడ్డారు. బంజారాహిల్స్ మినిస్టర్ వసతి గృహంలో మంత్రి అడ్లూర్ లక్ష్మణ్ మీడియా సమావేశంలో కొత్తపల్లి తిరుపతి పాల్గొని మంత్రికి మద్దతు తెలిపారు. ఓయూ జేఏసీ, బహుజన విద్యార్థి సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

## హలో విద్యార్థి చలో కలెక్టరేట్..



**జమ్మికుంట, అక్టోబర్ 27( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మండల,పట్టణ అధ్యక్షులు కొమ్ము నరేష్ ఆధ్వర్యంలో హలో విద్యార్థి చలో కలెక్టరేట్ లో భాగంగా జమ్మికుంట మండలంలోని పలు విద్యాసంస్థల్లోని విద్యార్థులను విద్యార్థి సంఘాల నాయకులు కలిసి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ 8000 కోట్ల బకాయిలను విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ గత ప్రభుత్వం మంజూరు చేసిన టోకెన్లను కూడా ఇవ్వకుండా పేద మధ్యతరగతి విద్యార్థుల ఉన్నత చదువులకు దూరం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేట్ విద్యాసంస్థలన్నీ ఇబ్బందులకు గురవుతున్నాయి ఇప్పటికే గతంలో రెండుసార్లు డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ కళాశాల యజమాన్యాలు బందుకు పిలుపునివ్వడం జరిగింది. భవిష్యత్తులో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోతే నవంబర్ 3న మళ్లీ బందుకు పిలుపునివ్వడంతో పేద మధ్యతరగతి విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ ఉన్నత చదువులను అధ్యయనం చేయడంలో ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్రంలో ఆప్కారి శాఖకు మంత్రి నియమించిన రేవంత్ రెడ్డి విద్యాశాఖకు ఎందుకు మంత్రిని నియమించకుండా తన వద్దనే ఉంచుకున్నాడని, విద్యను నిర్వీణ్యం చేసే విధంగా తన నిర్ణయాలు ఉన్నాయని మండిపడ్డారు. వైన్స్ టెండర్లకు అనుమతులు ఇచ్చే రేవంత్ రెడ్డి పేద మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ఎందుకు విడుదల చేయట్లేదని ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా 500 కోట్ల విడుదల చేస్తానని చెప్పి దసరా, దీపావళి పండుగ సందర్భంగా 1300 కోట్లు విడుదల చేస్తానని మళ్లీ మాట తప్పి విద్యార్థులకు నిరాశకు గురుచేసారని అన్నారు. చీటికిమాటికి క్యాబినెట్ సమావేశాలు పెట్టుకుంటూ వారి కమిషన్ల కోసం గొడవలు పెడుతూ రోడ్లెక్కి సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టడం తప్ప విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆలోచన నిర్ణయం తీసుకోకపోవడం సిగ్గుచేటు అని అన్నారు విద్యార్థులకు ఓట్లు లేకపోవచ్చు కానీ వారి తల్లిదండ్రులకు ఓట్లు ఉన్నాయని ఓట్ల సీట్ల రాజకీయం చేస్తే తప్పకుండా భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కనుమరుగవడం ఖాయమని హెచ్చరించారు. అదేవిధంగా ప్రైవేట్ విద్యాసంస్థలపై విజిలెన్స్ దాడులను వెనక్కి తీసుకోవాలని ఇప్పటికైనా వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు హరీష్ వర్మ అప్పని, ఆవుల తిరుపతి యాదవ్, జవ్వాజి అనిల్, వోల్లాల శ్రీకాంత్ ,నాగరాజు ఎండి రహిమాన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా మద్యం దుకాణాల టెండర్లు లక్కీ డ్రా...



**-మైనర్లకు లిక్కర్ విక్రయించవద్దు...**
**-నిబంధనల ప్రకారమే దుకాణాలు నిర్వహించాలి...**
**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**
**-భువనగిరిలో ఏ4 మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 27 / మన వార్త జిల్లా ప్రతినిధి**

మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు స్పష్టం చేశారు. జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపుల టెండర్ల ఓపెన్ డ్రా జిల్లా కేంద్రంలోని స్థానిక సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో సోమవారం రోజు నిర్వహించగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో మొత్తం 82 దుకాణాలకు దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరణ మొదలు పెట్టామని , దరఖాస్తులు ఈ నెల (అక్టోబర్) 23వ తేదీ వరకు స్వీకరించామని తెలిపారు. మొత్తం దరఖాస్తులు 2776 వచ్చాయని వెల్లడించారు. డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలు నిర్వహించాలని ఆదేశించారు. షాపులకు సంబంధించిన లైసెన్స్ ఫీజు చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 17 మండలాల ఎక్సైజ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలి

**తంగళ్లపల్లి, అక్టోబర్ - 27 ( మన వార్త ప్రతినిధి)**

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)ను ఇంచార్జి కలెక్టర్ సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు పరిశీలించారు. కోడి గుడ్లపై స్టాంప్ ఉండేలా చూసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతోపాటు కింద కూర్చుని మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు. పర్యావరణ, భవిష్యత్ ప్రణాళికలు, అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా విద్యాలయం ఆవరణలో 9 వ తరగతి విద్యార్థులకు బయో సైన్సులోని లిఫోటో సింథసిస్‌లిపై వివరించారు. విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపు ఇచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యాలయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని డీఈవోను ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. సందర్శనలో కేజీబీవీ ఎస్ఓ శ్యామల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

**-రోగులకు మెరుగైన వైద్యం అందించాలి...**
**-ప్రభుత్వ వైద్య సేవలపై వివరించాలి...**
**-విధులకు గైర్హాజరైన ఇద్దరికి షోకాజ్ నోటీసులు జారీ...**
**-ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్...**
**-నేరెళ్ల పీహెచ్ సీ ఆకస్మిక తనిఖీ...**

**తంగళ్లపల్లి, అక్టోబర్ - 27 ( మన వార్త ప్రతినిధి)** సీజనల్ వ్యాధులపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి అవగాహన కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ సూచించారు. తంగళ్లపల్లి మండలం లోని నేరెళ్ల పీహెచ్ సీ ని ఇంచార్జి కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, రక్త పరీక్షలు చేసే ల్యాబ్, మందుల గది, ఇతర గదులు, ఆవరణ పరిశీలించారు. వ్యాక్సిన్లు, మందుల నిలువుపై ఆరా తీశారు. ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన ఫార్మసిస్ట్, సూపర్వైజర్ కు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. రోజు ఆసుపత్రికి ఎందరు రోగులు వస్తున్నారని, ఎందరు గర్భిణులు వైద్య సేవలు పొందుతున్నారని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ మాట్లాడారు. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలపై అందరికీ అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఇక్కడ నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గుంతల రోడ్లపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన, రాస్తారోకో



**వాజేడు అక్టోబర్ 27 మనవార్త** వాజేడు మండలం నుండి భద్రాచలం వరకు రహదారులు నిర్మించాలంటూ వాజేడు మండలం బిఆర్ఎస్ పార్టీ పెరుమాళ్ళ రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో రహదారిపై నిరసన, రాస్తారోకో నిర్వహించారు. మండల పరిధిలోని మురుమూరు గ్రామపంచాయతీలో జాతీయ రహదారిపై రాస్తారోకో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు పిలుపుమేరకు రాస్తారోకో నిర్వహించమన్నారు. గతంలో వాజేడు నుండి భద్రాచలం వెళ్లేందుకు రెండు మూడు గంటల సమయం పట్టేదని, అలాంటిది ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో భద్రాచలం వెళ్లాలంటే ఆరు,ఏడు గంటలు సమయం పట్టే దుస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ లో చేరుతానని చెప్పి నేటికీ తట్ట మట్టి కూడా అభివృద్ధికి వేయకుండా తన అభివృద్ధిపై దృష్టి పెట్టాడని ఆయన విమర్శించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ అభివృద్ధి మాత్రం శూన్యంగా మారిందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఉన్న ఆ పార్టీ పెద్దలకు ఖాతాదారుగా పనిచేస్తున్నారు తప్ప తెలంగాణ ప్రజలకు ఆయన చేసిన మేలు ఏముందని విమర్శించారు. వాజేడు నుండి భద్రాచలం వరకు రహదారులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టకపోతే బిఆర్ఎస్ ప్రభుత్వం తరఫున మరిన్ని ఉద్యమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం, ప్రజల ఇబ్బందుల కోసం ప్రశ్నిస్తే పోలీసులను పెట్టి ఈడ్చుకు వెళతారా, సీఎం డౌన్ డౌన్, సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.

# పారదర్శకంగా మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా




**-మైనర్లకు లిక్కర్ విక్రయించవద్దు...**
**-నిబంధనల మేరకు దుకాణాలు నిర్వహించాలి...**
**-ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్...**
**-ఐడీఓసీలో ఏ 4 మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా...**

**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ - 27 ( మన వార్త ప్రతినిధి)** మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ స్పష్టం చేశారు. జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపుల టెండర్ల ఓపెన్ డ్రా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలో మొత్తం 48 దుకాణాలు ఉన్నాయని, వాటిలో గౌడ్లకు 9, ఎస్సీ లకు 5 రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని వెల్లడించారు. సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరణ మొదలుపెట్టామని, దరఖాస్తులు ఈ నెల(అక్టోబర్) 23వ తేదీ వరకు స్వీకరించామని తెలిపారు. మొత్తం దరఖాస్తులు 1381 వచ్చాయని వెల్లడించారు. డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలు నిర్వహించాలని ఆదేశించారు. షాపులకు సంబంధించిన లైసెన్స్ ఫీజు చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి రాధాకృష్ణారెడ్డి, ఎక్సైజ్ సీఐలు శ్రీనివాస్, రాజేశ్వర్ రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులను పరిశీలించిన జిల్లా ఇంఛార్జి కలెక్టర్



**వేములవాడ, అక్టోబర్ - 27 మన వార్త ప్రతినిధి** వీటీఏడీఏ ఆధ్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో చేపడుతున్న అభివృద్ధి, విస్తరణ పనులను జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ క్షేత్ర స్థాయిలో సోమవారం పరిశీలించారు. ఆలయ విస్తరణలో భాగంగా ప్రణాళిక ప్రకారం ఇప్పటివరకు చేపట్టిన కూల్చివేత పనులను ఆలయ, ఆర్ & బి అధికారులు ఇంఛార్జి కలెక్టర్ కు క్లుప్తంగా వివరించారు. ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రచార రథం, ఆలయం ముందు రహదారి విస్తరణ, తదితర అభివృద్ధి పనులను పరిశీలించి, పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులను ఆమె అడిగి తెలుసుకున్నారు. పనులను వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులను ఇంఛార్జి కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రగతిలో ఉన్న పనుల వివరాలను, కల్పించబోయే సౌకర్యాల గురించి సంబంధిత అధికారులు ఇంఛార్జి కలెక్టర్ కు వివరించారు. సందర్శనలో ఈఓ రమాదేవి, ఆర్డీఓ రాధాబాయి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, ఆర్%&బి ఈఈ నరసింహా చారి, వీటీఏడీఏ సీపీఓ అన్సారీ, నీటి పారుదల శాఖ ఈఈ కిషోర్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, తదితరులు పాల్గొన్నారు. గుడి చెరువు బండ్ సందర్శన వీటీఏడీఏ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్న వేములవాడ గుడి చెరువు బండ్ ను జిల్లా ఇంఛార్జి కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. బండ్ నిర్మాణ పనులు ఎప్పుడు ప్రారంభించారు అని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జరిగిన పనులను పరిశీలించి, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సందర్శనలో పర్యాటక సంస్థ ఎస్ఈ సరిత, వీటీఏడీఏ సీపీఓ అన్సారీ, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో ఉసిరి చెట్టు కింద బోజనాలు...



**జమ్మికుంట, అక్టోబర్ 27( మన వార్త ప్రతినిధి):** కార్తీక మాసం తెలుగు వారికి ఆధ్యాత్మిక మాసం,శివకేశవులను అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే మాసం ఈ మాసం అనగానే తులసి పూజ,ఉసిరి కింద దీపం,బోజనాలు గుర్తుకొస్తాయి. పర్యావరణానికి మేలు చేసే వృక్షాలను దేవతా మూర్తులుగా భావించి కొలుస్తారు. అందుకే అత్యంత విశిష్టమైన తులసి తోపాటు ఉసిరికి కూడా కార్తీక మాసంలో ప్రాధాన్యత ఇస్తారు. ఈ మాసంలో ఎంతో పవిత్రమైనదిగా పూజించే ఉసిరి చెట్టు కింద ఒక్క పూటైనా భోజనం చేయాలన్నది సంప్రదాయం. కార్తీకమాసంలో శ్రీ మహావిష్ణువు,లక్ష్మి దేవి ఇద్దరూ కొలువై ఉంటారన్నది పురాణాలు చెబుతున్నాయి. ఉసిరిని భూమాత గా కొలుస్తారు. పట్టణంలోని శివాలయం ( బొమ్మల గుడి)లో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం ఉసిరి బోజనాలు భక్తులకు ఏర్పాటు చేస్తున్నారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని బోజనాలు చేశారు. ఈ మాసంలో నాలుగు సోమవారాలు రాత్రి నక్షత్రాలు చూసిన తరువాత భైరవునికి అన్నప్రసాదం పెట్టిన తరువాత భక్తులకు భోజనాలు పెట్టనున్నట్లు తెలిపారు. దాతల సహకారంతో వారానికి రెండు వేలకు పైగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు భక్తులకు సేవాసమితి సభ్యులు తెలిపారు.

# అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలి

**-రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి...**
**-పత్తి , ధాన్యం, మొక్కజొన్న వంటి పంటల కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు...**
**-హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్...**

**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 27 ( మన వార్త ప్రతినిధి)** తుఫాన్ కారణంగా కురిసే అకాల వర్షాలతో రైతుల పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. పత్తి, ధాన్యం, మొక్కజొన్న వంటి పంటల కొనుగోలు పై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ రామకృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించగా, ఐడీఓసీ నుంచి ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే 2 రోజుల పాటు తుపాన్ ప్రభావంతో మన రాష్ట్రంలో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. జిల్లాలో ఉన్న వరి, పత్తి, మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాల వద్ద వర్షాల కారణంగా ఎటువంటి నష్టం వాటిల్లకుండా కలెక్టర్ లు జాగ్రత్తలు పాటిస్తూ చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం 100 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేయాలని ఆదేశించారు. పంట కొనుగోలు ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలు, వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు సివిల్ సప్లై కమిషనర్ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. అన్నారు. పంట కొనుగోలు విషయంలో చిన్న తప్పు, అక్రమాలకు కూడా ఆస్కారం లేదని, ఎవరైనా సరే కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, తుఫాన్ ప్రభావంతో రాబోయే 2 రోజుల పాటు తూర్పు తెలంగాణ ప్రాంతంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున పంట కోతలు వాయిదా వేయాలని మంత్రి రైతులకు విజ్ఞప్తి చేశారు. కోతలు చేసిన మొక్కజొన్న, వరి వంటి పంటలు నాణ్యతా ప్రమాణాలు ఉంటే వెంటనే కాంటా వేసి కొనుగోలు చేయాలని, పంట తరలింపుకు వాహనాల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్ కు చేరిన పంట అకాల వర్షాలకు తడవకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చించామని నిజామాబాద్, ఆదిలాబాద్ ప్రాంతాలలో సోయాబీన్ ఉత్పత్తులను కొనుగోలుకు సైతం కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత కలెక్టర్లకు మంత్రి తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతుల కులాల వద్ద తేమ శాతం పరిశీలించి నాణ్యత ప్రమాణాలు ఉంటేనే కొనుగోలు కేంద్రాలకు పంట తీసుకుని వచ్చేలా చూడాలన్నారు. 12 కంటే ఎక్కువ తేమ ఉంటే సిసిఐ కేంద్రంలో పత్తి కొనుగోలు చేయాలన్నారు. మన రైతులకు నష్టం కల్గవద్దని వీలైనంతవరకు పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని, బోర్డర్ జిల్లాలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి మన దగ్గర పంట అమ్ముకోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, ధాన్యం, పత్తి, మొక్కజొన్న పంటలను రైతుల దగ్గర నుంచి ప్రభుత్వం మద్దతు ధర అందించి పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తుందన్నారు. రాబోయే 45 రోజుల నుంచి 2 నెలల కాలంలో ధాన్యం కొనుగోలు ఉధృతంగా జరుగనుందని, అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ సజావుగా కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా ప్రస్తుతం పత్తి కొనుగోలు కోసం స్లాట్ బుకింగ్ జరుగుతుందని, ప్రతి గ్రామం లో వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతుల అప్ డేట్ మొబైల్ నెంబర్ వివరాలు సేకరించి షెడ్యూల్ ప్రకారం పత్తి కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. రైతులకు అందుబాటులో ఉండాలి..ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ రైతులకు ఆయా శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని, పంట ఉత్పత్తులు వర్షానికి తడవకుండా జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, డీఏఓ అఫ్జల్ బేగం, డీ సీ ఓ రామకృష్ణ, మార్కెటింగ్ అధికారి ప్రకాశ్, సీసీఐ, డీసీఎంఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా మద్యం దుకాణాల టెండర్లు లక్కీ డ్రా...

**-మైనర్లకు లిక్కర్ విక్రయించవద్దు...**
**-నిబంధనల ప్రకారమే దుకాణాలు నిర్వహించాలి...**
**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**
**-భువనగిరిలో ఏ4 మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా...**



**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 27 / మన వార్త జిల్లా ప్రతినిధి** మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు స్పష్టం చేశారు. జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపుల టెండర్ల ఓపెన్ డ్రా జిల్లా కేంద్రంలోని స్థానిక సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో సోమవారం రోజు నిర్వహించగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో మొత్తం 82 దుకాణాలకు దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరణ మొదలు పెట్టామని , దరఖాస్తులు ఈ నెల (అక్టోబర్) 23వ తేదీ వరకు స్వీకరించామని తెలిపారు. మొత్తం దరఖాస్తులు 2776 వచ్చాయని వెల్లడించారు. డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలు నిర్వహించాలని ఆదేశించారు. షాపులకు సంబంధించిన లైసెన్స్ ఫీజు చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 17 మండలాల ఎక్సైజ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవు: ఎస్సై ప్రవీణ్ కుమార్



**మునగాల అక్టోబర్ 27(మన వార్త ప్రతినిధి)** మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. సోమవారం ఆయన ఒక పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ.. మైనర్లకు వాహనాలు ఇవ్వడం, ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు,కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, దానితోపాటు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్,కారు డ్రైవ్ చేసేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు.

## 'ఏక్ దీవానే కీ దీవానీయత్'కు మంచి వసూళ్లు



–బాక్సాఫీస్ రేసులో దూసుకుపోతున్న హర్షవర్ధన్ రాణే చిత్రం!

ముంబయి, అక్టోబర్ 27:దీపావళి పండుగ సందర్భంగా విడుదలైన చిత్రాలలో ఆయుష్మాన్ ఖురానా 'తమ్మా'తో పాటు, చిన్న చిత్రంగా వచ్చిన 'ఏక్ దీవానే కీ దీవానీయత్' సైతం బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధిస్తోంది. ప్రముఖ నటులు ఎవరూ లేకపోయినా, కథా నేపథ్యం, కథనం ప్రేక్షకులకు నచ్చడంతో, ఈ చిత్రం ఆశించిన దానికంటే మెరుగైన ప్రదర్శనను కొనసాగిస్తోంది. ఈ చిత్రంలో కథానాయకుడిగా హర్షవర్ధన్ రాణే, కథానాయికగా సోనమ్ బాజ్వా నటించారు.ప్రస్తుత సమాచారం మేరకు, ఈ చిత్రం విడుదలైన తొలి వారాంతంలోనే ప్రపంచవ్యాప్తంగా ?40 కోట్లకు పైగా వసూళ్లను సాధించినట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. ఈ చిత్రానికి పెట్టిన బడ్జెట్‌ను ఇప్పటికే దాటి, లాభాల బాట పట్టింది. హర్షవర్ధన్ రాణే, సోనమ్ బాజ్వాల కెరీర్‌లో ఈ విజయం చాలా కీలకం కానుంది. నటీనటులు ఎవరైనా, కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని ఈ చిత్రం మరోసారి నిరూపించింది. బాలీవుడ్‌లో బంధుప్రీతి గురించి చర్చ జరుగుతున్న ప్రస్తుత తరుణంలో, సినిమా నేపథ్యం లేని నటులు అయిన హర్షవర్ధన్ రాణే, ఆయుష్మాన్ ఖురానా (తమ్మా చిత్రం) చిత్రాలు మంచి విజయం సాధించడం గమనార్హం. ప్రేక్షకులు కథను, నటనను మాత్రమే చూస్తున్నారని, సినిమా బాగుంటే తప్పకుండా ఆదరిస్తారని ఈ రెండు చిత్రాల విజయం నిరూపించింది. తమ చిత్రం విజయం పట్ల హీరో హర్షవర్ధన్ రాణే సోషల్ మీడియా ద్వారా ప్రేక్షకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## వరల్డ్ కప్ స్టార్ నడినే డీక్లెర్క్



– హాకీ, జావెలిన్ నుంచి క్రికెట్ ఫినిషర్‌గా.. అద్భుత ప్రయాణం

మహిళల వన్డే ప్రపంచ కప్‌లో దక్షిణాఫ్రికా జట్టు ప్రయాణం విజయవంతంగా కొనసాగుతోంది. అద్భుతమైన ఆటతీరుతో ప్రత్యర్థులకు వరుసగా చెక్ పెడుతూ, మొట్టమొదటి ఐసీసీ ట్రోఫీని గెలుచుకునే దిశగా ఈ సఫారీ జట్టు దూసుకుపోతోంది. ముఖ్యంగా, జట్టు ఒత్తిడిలో ఉన్న ప్రతిసారీ కొండంత బలంగా నిలబడుతున్నది ఒక్క ఆల్‌రౌండర్ మాత్రమే. ఆమే నడినే డీక్లెర్క్. విధ్వంసక బ్యాటింగ్‌తో చెలరేగుతూ, అలవోకగా సిక్సర్లు బాదేస్తూ, ఒంటిచేత్తో జట్టుకు భారీ స్కోర్లు అందిస్తున్న ఈ ఫినిషర్, ప్రస్తుతం దక్షిణాఫ్రికాకు ట్రంప్ కార్డ్‌గా మారింది. టీనేజ్ వయసులో ఈ యంగ్‌స్టర్ హాకీ మరియు జావెలిన్ త్రో వంటి క్రీడల్లో అద్భుతంగా రాణించింది. ఒకప్పుడు మైదానంలో స్టిక్‌తో మెరుపు వేగాన్ని, చేతిలో జావెలిన్‌తో దూకుడును ప్రదర్శించిన డీక్లెర్క్, ఇప్పుడు క్రికెట్ బ్యాట్‌తో లిలి'వండర్ గర్ల్'లిలిగా నిరూపించుకుంటోంది. 2017లో భారత జట్టుపైనే అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన డీక్లెర్క్ ప్రధాన బలం ఆమె పవర్ హిట్టింగ్. అలవోకగా సిక్సర్లు కొట్టడం, ఒత్తిడిలోనూ ప్రశాంతంగా పరుగులు రాబట్టడం ఈ యువ క్రికెటర్ ప్రత్యేకత. జాతీయ జట్టుకు ఎంపికవ్వడమే గొప్ప అనుకుంటే, అంతర్జాతీయ వేదికల్లో దేశానికి గెలుపు అందించడం మహోన్నతమైన విషయం. ప్రస్తుతం ప్రపంచ కప్‌లో నడినే డీక్లెర్క్ తమ దేశ ప్రజలు గర్వపడేలా ఆడుతోంది. భారత్‌పై మెరుపు అర్ధ సెంచరీతో మొదలైన ఆమె పరుగుల ప్రవాహం, పాకిస్థాన్‌పై సుడిగాలి ఇన్నింగ్స్ వరకూ నిరాటంకంగా కొనసాగుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మూడేళ్ల తర్వాత టీ20 వరల్డ్ కప్‌లో కూడా అద్భుతంగా రాణించిన తను, 2023లో పాకిస్థాన్‌పై జరిగిన సిరీస్‌లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును గెలుచుకుంది. బిగ్‌బాష్ లీగ్, ది హండ్రెడ్, డబ్ల్యూపీఎల్ వంటి ప్రపంచవ్యాప్త ఫ్రాంచైజీ క్రికెట్‌లోనూ దుమ్మురేపుతున్న డీక్లెర్క్, పదమూడో సీజన్ మహిళల వరల్డ్ కప్‌లో దక్షిణాఫ్రికాకు అత్యంత కీలకమైన ఆటగాడిగా మారింది. క్లిష్ట సమయాల్లో జట్టును విజయతీరాలకు చేర్చే ఆమె సామర్థ్యం, దక్షిణాఫ్రికాకు తొలి ఐసీసీ టైటిల్‌ను అందించే ప్రయత్నంలో కీలకమవుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

## తైమూర్, జెహ్‌లతో కరీనా సందడి



– సైక్లింగ్, బీచ్‌లో సరదాలు బాలీవుడ్ బ్యూటీ వారాంతపు విశేషాలు...

ముంబయి, అక్టోబర్ 27 : బాలీవుడ్ స్టార్ నటి కరీనా కపూర్ ఖాన్ తన వృత్తి జీవితంలో ఎంత బిజీగా ఉన్నా, వారాంతాన్ని మాత్రం తన కుటుంబానికి, ముఖ్యంగా తన ఇద్దరు కొడుకులు తైమూర్ అలీ ఖాన్ మరియు జహంగీర్ (జేహ్) అలీ ఖాన్తో గడపడానికి ప్రాధాన్యత ఇస్తారు. ఈ వారాంతంలో కరీనా తన పిల్లలతో కలిసి సరదాగా గడిపిన కొన్ని ఆనంద క్షణాలను సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకున్నారు. ఆమె షేర్ చేసిన చిత్రాలు, సెలబ్రిటీల బిజీ జీవితంలోనూ వ్యక్తిగత సమయాన్ని, కుటుంబ బంధాన్ని ఎంతగా ఆస్వాదిస్తారో తెలియజేస్తున్నాయి. కరీనా పంచుకున్న ఫోటోలలో, పెద్ద కొడుకు తైమూర్ అలీ ఖాన్‌తో కలిసి సైక్లింగ్ చేస్తూ కనిపించారు. తల్లి, కొడుకు ఇద్దరూ స్పోర్ట్స్ వేర్‌లో చాలా ఉల్లాసంగా, నవ్వుతూ సైకిల్ రైడ్ ఆస్వాదించారు. చిన్న కొడుకు జేహ్ విషయానికి వస్తే, బీచ్‌లో ఆడుకుంటూ కనిపించాడు. సముద్ర తీరంలో జేహ్ ఇసుకలో ఆడుకుంటున్న దృశ్యాలు, తల్లిగా కరీనా ఎంత ప్రశాంతంగా వారి ఆటలను ప్రోత్సహిస్తుందో చూపించాయి. ఈ ఫోటోలకు ఆమె అభిమానులు, సినీ ప్రముఖుల నుండి పెద్ద ఎత్తున స్పందన లభించింది.– కుటుంబ సమయాన్ని ఆస్వాదిస్తున్న నటి కరీనా కపూర్ తన పిల్లల జీవితాల్లో ప్రతి క్షణాన్ని ఆనందించడానికి ప్రయత్నిస్తుంటారు. తన పిల్లలు నచ్చిన విధంగా ఆడుకోవడానికి, పెరగడానికి ఆమె పూర్తి స్వేచ్ఛనిస్తున్నారు. ఈ చిత్రాలను చూసిన అభిమానులు, "ఇది అసలైన తల్లి ప్రేమ" అని, వృత్తిపరమైన జీవితానికి, వ్యక్తిగత జీవితానికి సమతుల్యత పాటించడంలో కరీనా ఒక ఆదర్శం అని కామెంట్లు పెడుతున్నారు. తన కొడుకులతో ఆమె పంచుకున్న ఈ మధుర క్షణాలు, సినీ గ్లామర్‌కు దూరంగా ఉండే ఆమె కుటుంబ జీవితపు సాదారన, సుందరమైన కోణాన్ని ఆవిష్కరించాయి.

## అగార్కర్, గంభీర్‌ల వ్యూహాత్మక నిర్ణయం

### మరోసారి జట్టు నుంచి తప్పించబడిన సర్ఫరాజ్ ఖాన్!




దేశవాళీ క్రికెట్‌లో పరుగుల సునామీ సృష్టిస్తూ, నిలకడైన ప్రదర్శన కనబరుస్తున్న యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్కు జాతీయ జట్టులో స్థానం దక్కకపోవడంపై మరోసారి తీవ్ర వివాదం చెలరేగింది. చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ మరియు టీమ్‌ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ల నేతృత్వంలో ఉన్న సెలక్షన్ కమిటీ తీసుకుంటున్న నిర్ణయాల కారణంగానే సర్ఫరాజ్ బలి అవుతున్నాడనే విమర్శలు క్రీడా వర్గాల నుంచి, అభిమానుల నుంచి బలంగా వినిపిస్తున్నాయి.నిలకడైన ప్రదర్శనకు నిరాదరణసర్ఫరాజ్ ఖాన్ ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో 65కు పైగా అద్భుతమైన బ్యాటింగ్ సగటును కొనసాగిస్తున్నాడు. అయినప్పటికీ, అంతర్జాతీయ టెస్ట్ జట్టులోకి లేదా కీలకమైన 'ఇండియా-ఏ' టూర్లలోకి కూడా అతడిని స్థిరంగా ఎంపిక చేయకపోవడం అన్యాయమని మాజీ క్రికెటర్లు విమర్శిస్తున్నారు. ఇంగ్లండ్‌తో సిరీస్‌కు ముందు ఫిట్‌నెస్ మెరుగుపరుచుకుని, 10 కిలోలకు పైగా బరువు తగ్గినా, అన్ని ఫిట్‌నెస్ పరీక్షలు పాస్ అయినా సెలక్టర్లు అతడిని విస్మరించారు. గంభీర్ సారథ్యంలో ఇబ్బందులు భారత జట్టు హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత సర్ఫరాజ్ ఖాన్‌కు అవకాశాలు మరింత దూరమయ్యాయి. గతంలో ఆస్ట్రేలియా పర్యటనలోనూ గంభీర్ సర్ఫరాజ్‌కు బదులుగా వాషింగ్టన్ సుందర్‌కు ప్రాధాన్యత ఇచ్చారని వార్తలు వచ్చాయి. సర్ఫరాజ్‌ను పక్కన పెట్టడం వెనుక గంభీర్‌కు వ్యక్తిగత కారణాలు ఉన్నాయా అనే అనుమానాలు కూడా సోషల్ మీడియాలో వ్యక్తమవుతున్నాయి. స్థానం మార్పుపై ఒత్తిడి సర్ఫరాజ్ సాధారణంగా దేశవాళీ క్రికెట్‌లో దిగువ మధ్య వరుసలో బ్యాటింగ్ చేస్తాడు. అయితే, జట్టులో స్థానం దక్కాలంటే అతను నెం. 3 స్థానంలో బ్యాటింగ్ చేయాలని సెలక్టర్లు చెప్పడం కూడా ఒక వివాదాంశంగా మారింది. దేశవాళీలో అద్భుతంగా రాణిస్తున్న ఆటగాడిని, అతడు ఆడే స్థానాన్ని మార్చుకోమని ఒత్తిడి చేయడం కేవలం అతడిని జట్టు నుంచి తప్పించేందుకు వేసిన వ్యూహాత్మక అడుగుగా విశ్లేషకులు భావిస్తున్నారు. సెలక్టర్ల వివరణపై అసంతృప్తి సర్ఫరాజ్ ఎంపిక జరగకపోవడంపై చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ గతంలో 'అవకాశాలు కోల్పోవడం సహజమే' అని ఇచ్చిన వివరణ కూడా అభిమానులను సంతృప్తిపరచలేకపోయింది. అద్భుతమైన ఫామ్‌లో ఉండి, టీమ్‌ఇండియా రిజర్వ్ బెంచ్‌లో ఉండాల్సిన ఒక యువ ప్రతిభావంతుడిని పదేపదే పక్కనపెట్టడంపై బీసీసీఐ విధానాలపై విమర్శలు మరింత పెరుగుతున్నాయి. మొత్తంగా, అద్భుతమైన దేశవాళీ రికార్డు ఉన్నప్పటికీ, గంభీర్-అగార్కర్ల వ్యూహాత్మక ప్రణాళికల కారణంగా సర్ఫరాజ్ ఖాన్ తన కెరీర్‌లో కష్టతరమైన దశను ఎదుర్కొంటున్నాడనే అభిప్రాయం బలంగా ఉంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

## అమర పోలీసు వీరుల త్యాగాల ను అందరూ స్మరించుకోవాలి

**-వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం...**

**-అమరుల త్యాగాలు వెళ్లకట్టలేనివి -వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్....**

**వేములవాడ అక్టోబర్ 27 ( మన వార్త ప్రతినిధి)** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ ల ఆధ్వర్యంలో హన్మాజిపేట గ్రామం లో సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది అని ఎస్సై వెంకట్రాజం తెలిపారు. హన్మాజిపేట హైస్కూల్ నుండి ప్రారంభం అయి గ్రామం అంతా సైకిల్ పై ర్యాలీ గా తిరుగుతూ మనకోసం అమరులు అయినా పోలీస్ లకు నివాళి గా నినాదాలు చేయటం జరిగింది. ఈ సందర్భంగా రూరల్ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు ప్రజా రక్షణ కోసం విధి నిర్వహణ లో అసువులు బాసిన పోలీస్ లను స్మరించుకోవటం మన బాధ్యత అని వారి త్యాగాలు వెలకట్టలేనివి అని సమాజం ఎప్పటికి వారి త్యాగాలు మరువబోదు అని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు, విద్యార్థులు మరియు వేములవాడ రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## వారాల దేవయ్య నటనకు బంగారు నంది అవార్డు.....




**వేములవాడ అక్టోబర్ 27 ( మన వార్త ప్రతినిధి)** తేదీ 26 – 10 – 2025 ఆదివారము రోజున సాయంత్రం 8 గంటలకు స్వాతి ఆర్ట్ క్రియేషన్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సినిమా దూరదర్శన్ యూట్యూబ్ కళాకారులకు అవార్డుల ప్రధానం జరిగింది. ఇందులో వేములవాడకు చెందిన వారాల దేవయ్య నటనకు గాను బంగారు నంది అవార్డు ప్రకటించారు. కార్యక్రమంలో దర్శక నిర్మాత శ్రీ రేలంగి నరసింహారావు. సినీ దర్శకులు పసుపునురి శ్రీనివాస్ ప్రొడ్యూసర్ రామ్ సత్యనారాయణ మరియు అవార్డుల అధినేత కేవై గిరిరాజు గార్ల ద్వారా వారాల దేవయ్య ను సత్కరించి బంగారు నంది అవార్డును అందజేశారు. ఇట్టి కార్యక్రమంలోఎంతో మంది పేద సినీ టీవీ కళాకారులకు అవార్డులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నందుకు గాను సంస్థ అధినేత కేవై గిరిరాజు కి వారాల దేవయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కొత్తగూడెం ఏరియాలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 27( మన వార్తా ప్రతినిధి )** కొత్తగూడెం ఏరియాలోని జిఎం కార్యాలయంలో సోమవారం న విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. సంస్థలో పారదర్శకత, జవాబుదారీతనం సత్ప్రవర్తన పెంపొందించుట అనే లక్ష్యముతో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా నిర్వహించబడుతున్న విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలలో భాగంగా మన సింగరేణి సంస్థలో అక్టోబర్ 27 నుంచి నవంబర్ 02 వరకు ఈ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అదేవిధంగా మన కొత్తగూడెం ఏరియాలో విజిలెన్స్ అవగాహనా వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్, ఎం. షాలేంరాజుహాజరైనారుఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సింగరేణి ఉద్యోగులందరూ నీతి, నిజాయితీ నిబద్ధతతో పని చేయాలని అన్నారు. సింగరేణిలో ఐటి ఆధారిత సిస్టమ్స్ ద్వారా అవినీతికి తావులేకుండా నిర్మూలించడానికి ప్రయత్నిస్తున్నామని అన్నారు. అలాగే కొత్తగూడెం ఏరియా లో ప్రతి ఒక్కరూ లాలూచి పడకుండా, కచ్చితమైన నియమ నిబంధనలు పాటిస్తూ అవినీతి నిర్మూలనకు కృషి చేస్తూ సంస్థ పురోగాభివృద్ధికి పాటుపడాలన్నారు. ప్రతీ ఫైల్ ను కూడా అలసత్వంతో ఆలస్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశిస్తూ కొత్తగూడెం ఏరియాని అవినీతి రహిత ఏరియాగా తీర్చిదిద్దాలని అందుకు అందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రతి సంస్థకు ఉత్పత్తి, లాభాలు, భద్రత, సంక్షేమంతో పాటు సంస్థలో ఎటువంటి అవినీతికి తావు లేకుండా పారదర్శికంగా అవినీతి రహితముగా విధులు నిర్వహించడం అత్యంత ముఖ్యమైన అంశమని అందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. జాగరూకత : మా భాగస్వామ్య బాధ్యత (విజిలెన్స్ : ఔర్ షేర్డ్ రెస్పాన్సిబిలిటీ )" అనునది ఈ సంవత్సర విజిలెన్స్అవగాహన వారోత్సవాల నినాధము అని తెలిపారు. ఈ సందర్భంగా డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు ఉద్యోగులందరిచే అవినీతి నిర్మూలన ప్రతిజ్ఞ చేపించారు. అదే విదముగా కొత్తగూడెం ఏరియా లోని అన్ని గనులు డిపార్ట్మెంట్లలో కూడా ఆయా గనుల మేనేజర్లు అధిపతులు ఉద్యోగులందరిచే అవినీతి నిర్మూలన ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి యూనియన్ ప్రతినిధి ఉమాయిన్, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఇతర విబాగల అధిపతులు, అధికారులు జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సరైన నిద్ర లేదా?
## మీరు డేంజర్‌లో ఉన్నట్టే..




ప్రస్తుతం చాలా మంది నిద్రలేమి సమస్యతో బాధ పడుతున్నారు. నైట్ డ్యూటీలు, రాత్రి ఫోన్ లు, పార్టీలు అంటూ నిద్ర పోకుండా మెలుకువతో ఉంటున్నారు. దీని వల్ల తర్వాత కూడా నిద్ర పట్టడం లేదు. అయితే నిద్ర లేకపోవడం వల్ల, నిద్రలేమి సమస్య సులభంగా వస్తుంది. దీని వల్ల గుండె సమస్య కూడా వస్తుంది. అంతేకాదు మానసిక, శారీరక సమస్యలు.. సహా పలు తీవ్ర వ్యాధులకు కారణం కూడా అవుతుంది. వాస్తవానికి ఆరోగ్యంగా ఉండాలంటే.. 7 నుంచి 8 గంటలపాటు నిద్రపోవాలి.. మరి మీకు సరైనా నిద్ర లేకపోతే ఎలాంటి ప్రమాదాలు, వ్యాధులు వస్తాయో తెలుసుకోండి. ఎవరైనా 8 గంటలు నిద్రపోకపోతే, శరీరంలో కార్టిసాల్ హార్మోన్ పెరగడం ప్రారంభమవుతుంది అంటున్నారు నిపుణులు. దీంతో గుండెపై ఒత్తిడి పెరుగుతుందట. తద్వారా రక్తపోటు పెరిగి.. ఇది గుండె జబ్బులకు దారి తీస్తుంది. అంటే గుండెపోటు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. తగినంత నిద్ర లేకపోవడం వల్ల వాపు, ఒత్తిడిని పెంచే హార్మోన్లు శరీరంలో పెరుగుతాయి అంటున్నారు నిపుణులు. ఈ వాపు ధమనికి హాని కలిగిస్తుందట. దీని వల్ల కూడా గుండె జబ్బులు పెరుగుతాయట. నిద్ర లేకపోవడం వల్ల, గుండె కొట్టుకోవడం సక్రమంగా ఉండదని.. చప్పుడులో మార్పు సంభవించే ప్రమాదం ఉంది అంటున్నారు నిపుణులు. దీనిని అరిథ్మియా అని పిలుస్తారట. ఇది గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుందని.. అందుకే రాత్రి పూట వీలైనంత త్వరగా పడుకోవాలి అని సలహా ఇస్తున్నారు వైద్యులు. రాత్రి పూట మెలుకువగా ఉంటే తినడం కూడా బాగా అలవాటు అవుతుంది. దీని వల్ల ఆకలి కూడా పెరుగుతుంది. ఇలా జరగడం వల్ల తినడం, ఆ తర్వాత ఉచితంగా ఊబకాయం రావడం వంటి సమస్యలు వస్తుంటాయి. గుండె జబ్బులకు ప్రధాన కారణం అధిక బరువు.. కావున జీవనశైలిలో మార్పు చేసుకుంటే ఈ గుండె జబ్బులు కూడా తక్కువ అవుతాయి.

## పోలీసు అమరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి అదనపు ఎస్పీ చంద్రయ్య



**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 27 ( మన వార్త ప్రతినిధి )** జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సోమవారం సాయంత్రం పట్టణ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించబడింది. లిఈ సందర్భంగా అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ. విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, సమాజంలో శాంతి భద్రతల స్థాపనకు పోలీసులు చేస్తున్న కృషి గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అలాగే పోలీస్ శాఖ, ప్రజల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేయడంలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. సైకిల్ ర్యాలీలో పోలీస్ అధికారులు, సిబ్బంది, యువత, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, మధుకర్, ఆర్. ఐలు మధుకర్, రమేష్ ,యాదగిరి, ఎస్. ఐలు, ఆర్. ఎస్. ఐలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28 నాటికి జిల్లా కలెక్టర్ ఏడాది కాలం బాధ్యతలు పూర్తి....



**-ప్రభుత్వ పథకాలు అమల్లో పకడ్బందీ సేవలు...**

**-పాలనలో తనదైన శైలిలో ముద్ర వేసుకున్న కలెక్టర్ హనుమంతరావు...**


**-ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ పై స్పెషల్ స్టోరీ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 27 / మన వార్త జిల్లా ప్రతినిధి** పాలనలో తనదైన శైలిలో ఉత్తమంగా...ప్రభుత్వ పథకాల అమలులో పకడ్బందీగా... సేవలు అందిస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ యం. హనుమంత రావు , ఈ నెల 28 వ తేదీ నాటికి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా ఉద్యోగ బాధ్యతలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్పెషల్ స్టోరీ... పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేలా , విద్యా , వైద్యం , సంక్షేమం , జిల్లా అభివృద్ధి , పై ప్రత్యేక శ్రద్ధ పెడుతూనే...ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా , పకడ్బందీగా సమర్థవంతమైన పాలనను యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు అందిస్తున్నారు. జిల్లాలో అన్ని రంగాలపై దృష్టి సారిస్తూ పాలనలో తనదైన ముద్ర వేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ...లక్ష్యం వైపు స్పష్టత ఇస్తూ...జిల్లాలో పాలనా బాధ్యతలు స్వీకరించిన వెంటనే విద్యా , వైద్య , ఇందిరమ్మ ఇండ్లు , అమ్మకు భరోసా , పల్లె నిద్ర , హాస్టల్ నిద్ర , ప్రజావాణి , ఉద్యోగ వాణి , వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. ప్రభుత్వ విద్య సంస్థలను ఆకస్మిక తనిఖీ చేస్తూ. జిల్లా కలెక్టర్ వివిధ ప్రభుత్వ విద్య సంస్థలను ఆకస్మిక తనిఖీ చేస్తూ... రాత్రి బసలు చేస్తూ...పాఠాలు బోధిస్తూ...విద్యాలయాల్లో వసతులు పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు లక్ష్యం వైపు స్పష్టతను ఇస్తూ భవిష్యత్ ప్రణాళికపై మార్గదర్శిగా నిలుస్తున్నారు. విద్యార్థుల విద్యా బోధన పై ప్రత్యేక శ్రద్ధ. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేరే విధంగా ఫోకస్ పెట్టి , అడ్మిషన్లు పెరిగేలా చూశారు. గత సంవత్సరం పదో తరగతి లో అత్యధిక మార్కులు సాధించిన 200 మంది విద్యార్థులకు సైకిళ్ళ ను బహుమతిగా అందజేయడం జరిగింది , విద్యార్థుల తల్లి దండ్రులను సన్మానించడం కూడా జరిగింది , విద్యార్థులపై శ్రద్ధ పెట్టి ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో అధునాతన సౌకర్యాలు కల్పిస్తూ , జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు , సంక్షేమ హాస్టల్స్ లో నిద్ర చేయడం జరిగింది. జిల్లాలోని 675 ప్రభుత్వ పాఠశాలల్లో వాష్ రూమ్స్ , త్రాగు నీరు , వంట గదులు , సిసి కెమెరా వంటి మౌలిక సదుపాయాలు కల్పించారు. రెసిడెన్సీయల్ స్కూల్ లో నిద్ర చేస్తూ విద్యార్థుల చదువు తీరును పరిశీలిస్తున్నారు. విద్యార్థుల నైపుణ్యాన్ని పెంచడమే కాకుండా , వారి లక్ష్యాలు చేరుకునే విధంగా ప్రోత్సహిస్తున్నారు. రెసిడెన్షియల్ హాస్టల్స్ ఎస్సి , ఎస్టీ , బీసీ , మైనార్టీ వసతి గృహలపై శ్రద్ధ పెట్టడం జరిగింది. జిల్లా అధికారులు కూడా హాస్టల్ నిద్ర చేసి విద్యార్థుల సమస్యలు తెలుసుకుంటూ వారి లక్ష్యాలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నారు. వివిధ దినపత్రికల్లో రోజు ప్రచురితమయ్యే ప్రతికూల వార్తలపై సంబంధిత అధికారుల నుంచి రిజైన్డర్స్ క్రమం తప్పకుండా తెప్పించి ఆ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నారు. ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశిస్తూ.. ప్రతి గురువారం ప్రజల సమస్య లపై ప్రజావాణి , ఉద్యోగుల సమస్యలపై ఉద్యోగవాణి కార్యక్రమం. ప్రతీ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రజావాణి నిర్వహణతో పాటు , ప్రతి గురువారం ప్రజావాణి , ఉద్యోగవాణి అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి తన ఛాంబర్ లో వివిధ సమస్యలపై స్వయంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి తన పరిధిలో ఉన్న సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరిస్తున్నారు. ఉద్యోగవాణి లో జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను కూడా పరిష్కరిస్తున్నారు. గ్రామాల్లో పల్లె నిద్రకు శ్రీకారం. పల్లె నిద్ర లో భాగంగా గ్రామంలోని నెలకొన్న సమస్య లను సత్వర పరిష్కారం కోసం గ్రామసభ లో గ్రామంలో ఉన్న సమస్యలను ఒకే వేదిక పై తెలుసుకుంటూ , తన పరిధిలో లో వచ్చిన సమస్య లను అప్పటికప్పుడు వివిధ శాఖల అధికారుల సమక్షంలో కలెక్టర్ పరిష్కరించడానికి చొరవ చూపారు. ప్రజా ప్రభుత్వం కార్యక్రమాలను విజయవంతముగా నిర్వహిస్తూ. ప్రజాపాలన – ప్రజావిజయోత్సవాల ఘనంగా చేపట్టారు. భూ భారతి , నూతన ఆర్. ఓ. ఆర్ చట్టం పై అన్ని మండల కేంద్రాల్లో విజయవంతంగా అవగాహన సదస్సుల నిర్వహింప జేశారు. జిల్లా కలెక్టరేట్ సముదాయంలో జిల్లా మహిళా సమైక్య బిల్డింగ్ ఏర్పాటుకు కృషి చేయడం జరిగింది. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా క్యాంటీన్లు ప్రారంభం. విజయవంతంగా నిర్వహణ..సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జిల్లాను మొదటి స్థానంలో నిలపడం..ఇండ్ల నిర్మాణ మంజూరు పత్రాలు అర్హులైన పేదవారికి పారదర్శకంగా అందజేత. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలో నిరుపేదలకు సొంత ఇంటి కళ ను నెరవేర్చేందుకు , ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పారదర్శకంగా అర్హులైన లబ్ది దారులకు మాత్రమే పంపిణీ చేసి , నిర్మాణాలు త్వరగా చేపట్టేందుకు క్షేత్రస్థాయిలో తిరుగుతూ అవగాహన కల్పించి , నిర్మాణానికి డబ్బులు లేకుండా కొందరు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళలకు ఇండ్ల నిర్మాణాల కోసం సమ భావన సంఘాల నుంచి రుణాలు అందజేశారు. మంత్రుల నుంచి ప్రశంసలు. రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన , ఆదేశాల మేరకు ప్రభుత్వ పథకాలు , అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందేలా ప్రత్యేక శాసనమండలి పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , ఉమ్మడి జిల్లా మంత్రులు , కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఉమ్మడి జిల్లా ఇన్ చార్జి మంత్రి అల్లూరి లక్ష్మణ్ కుమార్ , పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ తో నిరంతరం సమన్వయం చేసుకుంటూ వారి ప్రశంసలు అందుకుంటూ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు సుపరిపాలన అందిసున్నారు.

## ఘనంగా బుర్ర సంజయ్ జన్మదిన వేడుకలు...

**-జమ్మికుంట శివాలయంలో అన్నదాన కార్యక్రమం...**

**జమ్మికుంట ,అక్టోబర్ 27( మన వార్తా ప్రతినిధి )**



జమ్మికుంట పట్టణ కేంద్రంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర సంజయ్ జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించుకొని అలాగే జమ్మికుంట శివాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . అనంతరం అమ్మ వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ సంజయ్ తాను చదువుకున్న రోజుల్లో ఎదుర్కొన్నటువంటి సమస్యలను ఏ ఒక్క నిరు పేద విద్యార్థి కూడా ఎదుర్కోవద్దని విద్యా రంగంలో జరుగుతున్నటువంటి అన్యాయాలను అసమానతలను ముందుండి ప్రతి పేద విద్యార్థికి న్యాయం జరిగే విధంగా ప్రశ్నించే గొంతుకగా మారాడు గత ప్రభుత్వంలో విద్యార్థుల పై పడినటువంటి కార్పొరేట్ విద్యాసంస్థల అన్యాయాలను అరికట్టి విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ సమస్యలు విద్యార్థులు ఎదుర్కోకుండా ప్రతి విద్యార్థికి అండగా నిలిచాడు అలాగే తాను రానున్న రోజుల్లో గొప్ప పదవులను అధిరోహించి విద్యార్థులకే కాకుండా ప్రజలకు కూడా న్యాయం చేసే దిశగా ముందుకు సాగి సేవ చేయాలని కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా స్టూడెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ జమ్మికుంట మండల అధ్యక్షుడు ఆడపు సాయి ప్రధాన కార్యదర్శి పంజాల హర్షత్ కిరణ్ మహేష్ కుమార్ రాజేష్ ఆదిత్య సంజీవ్ మౌనిక శిరీష మానస కళ్యాణి సుకన్య అనూష తదితరులు పాల్గొన్నారు.